
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 184 | ది.24-9-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు



**విశాఖపట్నం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** బంగాళా ఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సోమవారం మన్యం, అల్లూరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఒంగోలు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# అమరావతిలో లీగల్ కాలేజ్

**● జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేల గౌరవ వేతనం ● నిందితులకు శిక్ష పడేలా ప్రాసిక్యూషన్ ఉండాలి ● కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ● న్యాయశాఖ సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన**



**అమరావతి,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి పంపుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. సోమవారం సచివాలయంలో న్యాయశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. రాజధాని అమరావతిలో 100 ఎకరాల విస్తీర్ణంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా ఇంటర్నేషన్ లా స్కూల్ ఏర్పాటును ముందుకు తీసుకువెళ్లాలని సీఎం సూచించారు. బెంగుళూరుకు చెందిన నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యుత్తమ ఇనిస్టిట్యూట్ ను అమరావతిలో ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా జూనియర్ న్యాయవాదులకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పామని...ఆ మేరకు చెల్లించేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీఎం అధికారలకు సూచించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపైనా కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాసిక్యూషన్ విభాగంపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. నమోదైన కేసులు, రుజువైన నేరాల అంశంలో శిక్షపడే శాతం పెరగాలని...దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసే పద్ధతులను అవలంభించాలని సీఎం సూచించారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుంది అనే నమ్మకం కలిగేలా ప్రాసిక్యూషన్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో లిటిగేషన్లు పెట్టాలే కానీ...అనవసర వివాదాలు తెచ్చేలా లిటిగేషన్ ప్రభుత్వం నుంచి ఉండకూడదని సీఎం వ్యాఖ్యానించారు. న్యాయ శాఖపై మరింత సమగ్రంగా సమీక్ష చేయాల్సి ఉందన్న ముఖ్యమంత్రి, మరిన్ని వివరాలతో రావాలని అధికారులను ఆదేశించారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

**● రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటికి ఒకే కార్డు ● ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు ● ఇతర రాష్ట్రాల్లో అమల్లోని విధానాలపై అధ్యయనం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలి డిజిటల్ కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటిని ఒకే కార్డు ద్వారా అందించాలని భావిస్తోంది. ఈ అంశంపై వైద్యారోగ్య, పౌరసరఫరాల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో ఇప్పటికే రాజస్థాన్, హర్యానా, కర్ణాటక రాష్ట్రాలు కార్డులు ఇచ్చినందున వాటిపై అధ్యయనం చేయాలని, వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని పైలెట్ ప్రాజెక్టు కింద ఈ ఫ్యామిలి డిజిటల్ కార్డులకు సంబంధించి కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఉండాలని, ఈ కార్డులతో లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతి కుటుంబ సభ్యుని హెల్త్ ప్రొఫైల్ ఉండాలని, అది దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయా కుటుంబ సభ్యులు తమ కుటుంబాల్లో సభ్యుల కలయిక, తొలగింపునకు సంబంధించి ఎప్పటికప్పుడు కార్డును అప్‌డేట్ చేసుకునేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వ్యవస్థ మానిటరింగ్ కు జిల్లాలవారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది - మంత్రి కొలుసు పార్ధసారథి

**● ముసునూరు మండలంలో రూ.81 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి పార్ధసారథి ● ముసునూరు మండలంలోని పలు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి**







**నూజివీడు/ముసునూరు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారథి చెప్పారు. ముసునూరు మండలం, గుళ్ళపూడి, వలసపల్లి, ముసునూరు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి 100 రోజుల్లో ఎన్ .డి. ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేసి, అక్కడ ప్రజల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముసునూరు మండలంలో ఆదివారం 81 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్ధసారథి శంఖుస్థాపనలు చేశారు. ముసునూరు మండలం గుళ్ళపూడి గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించే సి, సి, రోడ్లు, మరియు వలసపల్లి గ్రామంలో రూ.21 లక్షలు, ముసునూరు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించే సి, సి, రోడ్లు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముసునూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ప్రమాణస్వీకారం అయినవెంటనే 3 వేల రూపాయలు పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కించడానికి విజన్ గల నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఒక్కడే అని నమ్మి ప్రజలు రికార్డు స్థాయిలో సీట్లు అందించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తనను కలిసి సమస్యలను తెలిపిన ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతు నూజివీడు నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీరు సమస్య లేకుండా చూస్తానని, అవసరమైన ప్రదేశాలలో బోర్లు ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నూజివీడు నియోజకవర్గంలో గతంలో మూతపడిన పరిశ్రమలను త్వరలో పునప్రారంభించి తద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. గుళ్ళపూడి ,గుడిపాడు గ్రామాలలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే సమస్యలు పరిష్కరించమని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గుళ్లపూడిలో త్రాగునీటి, సమస్య, డ్రైనేజీ సమస్య, సి, సి, రోడ్ల సమస్య ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించిన మంత్రికి గ్రామస్తులు తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుడిపాడులో వీధి దీపాలు, విద్యుత్,స్తంభాలు, మరియు రోడ్లు, మురుగునీటి దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులుకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు తేజం డాక్టర్ సతీష్ కత్తులకు అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు



**హైదరాబాద్,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రెసిడెంట్స్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా ప్రఖ్యాత క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ కత్తుల అనే తెలుగువారికి దక్కింది. వాషింగ్టన్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జో బైడెన్ జూనియర్ పేరుతో సర్టిఫికెట్‌ను, ప్రతిష్టాత్మకమైన గోల్ట్‌మెడల్‌ను వాషింగ్టన్ సెనెట్ బిల్డింగ్‌లో సెనెటర్ జోయ్ మంచిన్ డాక్టర్ సతీష్ కత్తులకు అందించారు. యుఎస్ - ఇండియా ఎస్ఎంఇ అధ్యక్షులు ఎలీషా పులివార్తి అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుకు డాక్టర్ సతీష్ కత్తుల పేరును ప్రతిపాదించారు. ఆమెరికాను ఆరోగ్యవంతమైన దేశంగా మలిచే బృహత్తర కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కత్తుల క్యాన్సర్ వైద్యనిపుణులుగా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నందుకు ఈ అవార్డుకు ఎంపిక చేసి బహుకరించారు. డాక్టర్ సతీష్ కత్తుల తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు. 29 సంవత్సరాలుగా ఆయన అమెరికాలో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపి)కి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును తాను అందుకోవడం చాలాసంతోషంగా వుందన్నారు.తెలుగువారు ప్రపంచంలో ఎవ్వరికీ తీసిపోరని, ముఖ్యంగా వైద్యరంగంలో భారతదేశంలో ప్రపంచస్థాయి వైద్యనిపుణులు ఎందరో వున్నారని, ఈ అవార్డు తెలుగుజాతి వైద్య నైపుణ్యానికి అంకితం చేస్తున్నానని అన్నారు.

# 50 ఏళ్ల స్నేహం.. 'సప్తతి' పేరుతో వెంకయ్య సన్మానం




**విశాఖపట్నం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** గత 50 ఏళ్లుగా తనతో స్నేహం కొనసాగించిన ఏడుగురు స్నేహితులు 70వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వారిని సన్మానించారు. 1972, 1973 సంవత్సరాల్లో ఏర్పడిన స్నేహబంధం ఇప్పటికీ కొనసాగుతున్న నేపథ్యంలో విశాఖపట్నంలో ' సప్తతి' పేరుతో వెంకయ్యనాయుడు దంపతులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇందులో మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు, అట్లూరి అశోక్, తుమ్మల రంగారావు, వీరమాచినేని రంగప్రసాద్, తిపురనేని జేజీ ప్రసాద్, బిక్కిన లక్ష్మణరావు, సూర్యదేవర జోగేంద్రదేవ్ ఉన్నారు. అందరూ తమ మధ్య ఉన్న అనుబంధాలను పంచుకొన్నారు. ఈ కార్యక్రమానికి అనుకోని అతిథిగా సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరయ్యారు. రాడిసన్‌బ్లూ హోటల్‌లో బసచేసేందుకు వెళ్లిన ఆయన.. వెంకయ్యనాయుడు అక్కడే ఉన్నారని తెలుసుకొని ఆయన వద్దకు వెళ్లారు. స్నేహితులతో కలిసి భోజనం చేస్తున్న వెంకయ్యనాయుడుని కలిసి అభినందించి వెళ్లారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం..

**● ప్రజారోగ్యం ప్రభుత్వ లక్ష్యం ● ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**




**నిడదవోలు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** ప్రజారోగ్యం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలులో స్వచ్ఛత హీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన స్వయంగా పరిశీలించిన మంత్రి దుర్గేష్ ప్రత్యక్షంగా వైద్యులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్య రక్షణ కోసం నిడదవోలులో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నిడదవోలు నియోజకవర్గ ప్రజల రుగ్మతలను, ఇతరత్రా వైద్య సమస్యలను నయం చేసేందుకు స్థానిక డాక్టర్లే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వివిధ విభాగాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది వచ్చారని మంత్రి తెలిపారు. స్వచ్ఛతాహి సేవా -2024లో పాల్గొన్న ఆరోగ్య సిబ్బందికి మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల ప్రాణాలు రక్షించే క్రమంలో వైద్యుల సేవలను, సేవానిరతిని మంత్రి కొనియాడారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. దేశాన్ని ఆరోగ్యవంతంగా తయారుచేసుకునేందుకు, రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పీహెచ్ సీ డాక్టర్ పద్మశ్రీ,, సూపరింటెండెంట్ ఆలీ, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష

**● స్కిల్ సెన్సెస్, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీల్లో ఉద్యోగాల కల్పన, నైపుణ్యశిక్షణపై చర్చించిన మంత్రి**
**● ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ కార్యాలయాలపై నోట్ కు ఆదేశం**
**● నియోజకవర్గాల వారీగా ప్రతి నెలా జాబ్ మేళా నిర్వహణకై క్యాలెండర్**



**అమరావతి,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** నైపుణ్యాభివృద్ధి శాఖపై విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంతి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం సంబంధిత శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమీక్ష ఉన్నందున ఉండవల్లిలోని నివాసంలో ముందస్తుగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి శాఖ చేపడుతున్న అనేక కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. స్కిల్ సెన్సెస్ యాప్ పై చర్చించిన మంత్రి నారా లోకేష్ పైలెట్ ప్రాజెక్టు కింద మంగళగిరి, సీఆర్డీయే ప్రాంతాల్లో నైపుణ్యగణన చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమలతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల అనుసంధాన ప్రక్రియ ఎంతవరకు వచ్చిందన్న అంశంపై సమావేశంలో చర్చించారు. ఐటీఐ కాలేజీల్లో ఉద్యోగాల కల్పన, శిక్షణపైనా చర్చించారు. నియోజకవర్గాల వారీగా ప్రతి నెలా జాబ్ మేళా నిర్వహణకై క్యాలెండర్ రూపొందించాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఉన్న ఎంప్లాయింట్ మెంట్ ఎక్స్ చేంజ్ కార్యాలయాలపై సమగ్ర నోట్ సమర్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డ్యాష్ బోర్డు రూపకల్పన, స్కిల్ యూనివర్సిటీ అంశాలపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సౌరభ్ గౌర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండ్, సీఈవో జి.గణేష్ కుమార్, కేపీఎంజీ(పీఎంయూ, ఏపీఎస్ఎస్ డీసీ) స్టేట్ హెడ్ కుమార పురుషోత్తం, కేపీఎంజీ(పీఎంయూ, ఏపీఎస్ఎస్ డీసీ) ఈ.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మహేష్ కుటుంబానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేయూత..



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** వ్యక్తిగత కారణాలతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్ట్ సాక్షి మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పాత్రికేయ సంఘాల నాయకులు మహేష్ మరణ వార్త వివరాలను రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మహేష్ ఆర్థిక స్థితిగతులు మరియు కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. సోదరుడు మహేష్ మృతి బాధాకరమని.. ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా మహేష్ కుటుంబానికి సహాయం అందించేలా కృషి చేస్తానన్నారు. మహేష్ కుటుంబానికి భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆదుకుంటానన్న ఎమ్మెల్యే రాము హామీతో పాత్రికేయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పనిచేస్తున్న మీడియా సంస్థలతో సంబంధం లేకుండా మహేష్ కుటుంబానికి సహాయం చేసిన ఎమ్మెల్యే రాముకు పాత్రికేయ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పి.ఎం.పి.ఏ) రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, కృష్ణాజిల్లా అధ్యక్షుడు మత్తి శ్రీకాంత్, గుడివాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిల్లా శేఖర్, కార్యదర్శి ఉల్లి సాంబశివరావు, పాత్రికేయ సంఘాల నాయకులు వల్లభాపురం బుజ్జిబాబు, దారం ఉపేంద్ర, అడపా రంగనాథ్, తదితరులు ఎమ్మెల్యే రామును కలిసిన వారిలో ఉన్నారు.

# కానిస్టేబుల్ బిక్షమయ్యను సత్కరించిన సీఐ



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**: లక్ష్మీదేవిపల్లి, కానిస్టేబుల్ బిక్షమయ్యను సత్కరించిన సీఐ ఇటీవల హైదరాబాదులో జరిగిన వినాయక చవితి నిమర్జనం లో గుర్తు తెలియని వ్యక్తి పెద్ద కత్తితో ప్రజలను భ్రయబంతులకు గురి చేశాడు అతని వద్ద ఉన్న కత్తిని తీసుకొని అతడిని అదుపులో తీసుకున్న కానిస్టేబుల్ బిక్షమయ్య విధి నిర్వహణ బాధ్యత వహించిన ఆయనను సోమవారం కొత్తగూడెం మూడవ పట్టణ సిఐ శివప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా బిక్షమయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. సిఐ మాట్లాడుతూ కొత్తగూడెం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న బిక్షమయ్య హైదరాబాదులో వినాయక చవితి నిమర్జన కార్యక్రమంలో గుర్తు తెలియని వ్యక్తి కత్తితో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన అతడిని అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో బిక్షమయ్య మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామలింగారెడ్డి, ఏఎస్ఐ రఘు, బన్సి లాల్, హెడ్ కానిస్టేబుల్ రమణ, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర మజి మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, ఎన్ .ఎమ్ .సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు గణేష్, బియ్యాన్ని శివ కుమార్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, గడ్డం రాజేందర్ రెడ్డి, రాధా కృష్ణ, లక్ష్మ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, శ్రీధర్ గౌడ్, జీవన్ రెడ్డి, బల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి ,విక్రమ్ రెడ్డి, మణికంఠ, వెంకటేష్, శ్యామ్, హరి కిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరణ్ , రవి, బుచ్చి రెడ్డి, అజయ్, కాఫర్, రజాక్, యూసుఫ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి- కలెక్టర్



**ఆదిలాబాద్ సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరి ంచిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.సోమవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ప్రజావాణి లో అర్జీదారుల,అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఓపిగ్గా విని సంబంధిత అధికారులకు అర్జీదారుని యొక్క సమస్యను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా 160 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి లో సీఈఓ జితేందర్ రెడ్డి,ఆర్డీవో సాయన్న,జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

# యూపీ ముఖ్యమంత్రి యోగితో గ్రేటర్ హైదరాబాద్ పాలకవర్గం





**శేరిలింగంపల్లిసెప్టెంబర్ 23 (వార్తాప్రభ)**:అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా,గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు మరియు నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో హైదరాబాద్ నగరానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత చర్చలు జరిగాయి. లక్నో నగరంలో విజయవంతంగా అమలవుతున్న మౌలిక వసతులు,పారిశుద్ధ్యం,పట్టణాభివృద్ధి,మరియు రహదారుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి,వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఎలా అమలు చేయవచ్చోనని అభిప్రాయాలు సేకరించారు. ఈ అవగాహనల ఆధారంగా,హైదరాబాద్ నగరంలో మరింత అభివృద్ధిని సాధించడం మరియు మౌలిక వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించ బడుతుందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.

# పెట్రోల్ పంపును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- కోపరేటివ్ పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి



**తొర్రూర్ సెప్టెంబర్ 23(వార్తా ప్రభ)**స్థానిక మండలం గుర్తూరు గ్రామ శివారు ఊకల్ క్రాస్ రోడ్డు దగ్గర కోపరేటివ్ సొసైటీ నుండి నూతనంగా పెట్రోల్ పంపును ఏర్పాటు చేయడం జరిగింది. నూతన పెట్రోల్ బంకును పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సోమవారం ప్రారంభించడం జరిగింది. ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న రైతులు పెట్రోల్ బంక్ ను సద్వినియోగం చేసుకోవాలని,ముఖ్యంగా రైతుల కోసమే ఈ పెట్రోల్ పంపును పెట్టడం జరిగిందని దీనిని రైతులు రైతులంతా సజావుగా వినియోగించుకోగలరని రాబోయే రోజులలో రైతుల కోసం పెట్రోల్ డీజిల్ అంత రాయితీని కూడా వచ్చేలాగా చేస్తామని కోపరేటివ్ సొసైటీకి ఇంకా కావలసిన నిధులు కూడా ప్రభుత్వం ద్వారా సమకూరుస్తామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తెలిపారు ముఖ్యంగా కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపడతామని రైతులు సన్న వడ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయాన్ని సజావుగా కొనసాగించాలని కోరారు రాబోయే రోజులలో మీ వద్ద సన్న వడ్లను కొని రేషన్ ద్వారా మళ్ళీ ప్రజలకే సన్న బియ్యం అందించేలాగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతుల కోసం సొసైటీ ద్వారా మేలు జరిగేలాగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే ఈ పెట్రోల్ పంపులు పెట్టించడం జరిగిందని వీటి ద్వారా వచ్చే ఆదాయంతో రైతులు పండించే పంటలను కొనుగోలు చేసి మేలు జరిగేలాగా చేస్తామని ప్రజలందరూ సహకరించి ఈ సొసైటీని కాపాడవలసిందిగా కోరుకుంటున్నానని తెలిపారు. రైతుల కోసం రైస్ మిల్లు ఏర్పాటు చేయడం కూడా జరిగిందని దాని పని కూడా 75% పూర్తయిందని ఇంకా 25% త్వరలో పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కోపరేటివ్ సొసైటీ బిల్డింగు కాంపౌండ్ వాల్ కోసం కొన్ని నిధులను సాంక్షన్ చేయాలని పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డిని పిఎస్ సిఎస్ చైర్మన్ కాకినాడ హరి ప్రసాద్ ప్రత్యేకంగా కోరారు. దీనికి ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కోపరేటివ్ డైరెక్టర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడిలో గాయపడ్డ వ్యక్తి



**తొర్రూర్ సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ)** రోజురోజుకీ గ్రామాలలో కోతుల బెడద ఎక్కువవుతున్నాయి. వాడి దాడిలో అనేకమంది గాయపడడం సర్వసాధారణంగా మారిపోయింది. సోమవారం తొర్రూరు మండలం పరిధిలో హరిపిరాల గ్రామానికి చెందిన రాయి పెల్లి ఎల్లయ్య తన ఇంట్లోనే ఉండగా ఒక్కసారిగా కోతుల గుంపు రావడంతో తన చేతిలో ఉన్న కర్రతో కోతులను వెళ్ళగొట్టే సందర్భంలో ఒకసారి మూకుమ్మడిగా కోతులు ఎగబడడంతో దిక్కుతోచని స్థితిలో కిందపడి పోవడంతో దానిని గమనించిన ఆయన భార్య ఉప్పలమ్మ మంచినీళ్ళతో ఇంటికి రాగా కిందపడి ఉన్న భర్త ఎల్లయ్యను చూసి పక్క వాళ్ళ సహకారంతో లేపడం జరిగింది.వెంటనే ఆటో లో తొర్రూర్ లో ఉన్న సిరి హాస్పిటల్ కు తీసుకురాగా ఎక్స్ రే తీసి కుడికాలు తొంటి ఎముక విరిగింది అని చెప్పడం జరిగిందని ఆయన కుమారులు తెలిపారు.తరువాత మెరుగైన వైద్యం, శస్త్ర చికిత్స కోసం ప్రస్తుతం ఆయనను వరంగల్ లోని సత్య ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో జాయిన్ చేసి చికిత్స అందిస్తున్నట్లు యాకయ్య,శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతానికి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు కలిసి గ్రామ ప్రత్యేక అధికారి, ప్రజాప్రతినిధులను అధికారులకు ముక్తకంఠంతో కోతుల బాధ నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని తక్షణమే ఊరు నుంచి కోతులను వెల్లగొట్టే విధంగా ప్రయత్నం చేయాలని అధికారులను కోరుతున్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే -ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి,సెప్టెంబర్23 (వార్తాప్రభ)**:ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్లోని అవంతి నగర్ తోటలో స్థానికుల సమస్యలపై అధికారులు, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలలోని మంచినీటి సమస్య ఎదురవుతుందని అదేవిధంగా డ్రైనేజ్ రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉ న్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీవాసులకు మంచినీళ్లు సరిపోయే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డ్రైనేజీ,మంచినీటి పైప్ లైన్ కోసం తవ్విన రోడ్లకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, సత్యం , తిరుపతి, నరసింహ రెడ్డి, వెంకటేశ్వరులూ, సుశీలు కుమార్ యాదవ దేవేందర్ , మహేందర్ మరియు జిహెచ్ఎంసి డి .ఈ, వాటర్ వర్క్స్ వి. ప్రకాష్ అధికారులు పాల్గొన్నారు.

# కమాన్ దగ్గర కాలనీ మెయిన్ రోడ్డు డివైడర్ ఎత్తు పెంచండి - మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచనలు...



**కూకట్ పల్లి,సెప్టెంబర్23 (వార్తాప్రభ)**:వివేకానంద నగర్ కాలనీ కమాన్ దగ్గర కాలనీ మెయిన్ రోడ్డు డివైడర్ ఎత్తు పెంచాలని మున్సిపల్ అధికారులకు శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఈ.ఈ డి.ఈ, ఏఈ, స్థానిక కాలనీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు జీ.ప్రసాద్,జలంధర్ రెడ్డి, సూర్యనారాయణ,వివేకానంద నగర్ కమిటీ సభ్యులు దేవినేని ప్రసాద్ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే కి కమాన్ దగ్గర టూ వీలర్ వెళ్లడానికి దారి కావాలని తెలియజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ విశ్వకర్మ భగవాన్ నిమజ్జన వేడుకలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)**: కుత్బుల్లాపూర్ మండల్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ యూత్ కమిటీ అధ్యక్షులు ఎం.వి రాజ్ కుమార్ ఆచార్య, వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 5 రోజులు పూజలు అందుకున్న విశ్వకర్మ భగవానుని ఆదివారము సాయంత్రం 4 గంటలకు కంటి లక్ష్మణ్ చారి, మండల అధ్యక్షులు బాల బ్రహ్మ చారి విశ్వకర్మ రదాన్ని జెండా ఊపి ఊరేగింపు కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. అనంతరం రథోత్సవాన్ని గణేష్ నగర్, సాయి కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయం నుంచి విశ్వకర్మ మూర్తిని ఊరేగింపుగా తీసుకోని నిమజ్జనానికి తరలించారు. ఈ ఉత్సవంలో రాజు చారి, ప్రవీణ్ చారి, శేష చారి, రామ్మూర్తి చారి, ఎస్సార్ శ్రీనివాస్ చారి, విశ్వకర్మ కాలనీ శివ చారి, శ్రీనివాస్ చారి, మండల కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు వెంకట్ చారి, భజరంగ్ చారి, శివ కుమార్ చారి, శ్రీకాంత్ చారి, శివా చారి, వెంకటేష్ చారి, సురేష్ చారి, మోహన్ చారి, శివ, జ్ఞానేశ్వర్ కమిటీ సభ్యులు, విశ్వకర్మ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వార్తా ప్రభ

## హైదరాబాద్

# వీఆర్ఎస్ సాయి దత్త అపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)** : గణేష్ నవరాత్రులలో భాగంగా కుత్బుల్లాపూర్ పద్మా నగర్ ఫేస్ 2 లో సోమవారం వీఆర్ఎస్ సాయి దత్త అపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. డప్పుల మోతలు నృత్యాలతో ఊరేగింపుగా ఆ గణనాథున్ని గంగమ్మ వాడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సాయి దత్త అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

# నవోదయ మలయాళీస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా "ఓనం ఫెస్ట్ 2024"




**కూకట్ పల్లి, సెప్టెంబర్23(వార్తాప్రభ)**:కూకట్ పల్లి నియోజక వర్గం లోని కూకట్ పల్లి ఎన్.ఆర్.సి గార్డెన్ లో నవోదయ మలయాళీస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓనం ఫెస్ట్ 2024 ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్,కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈసందర్భగా అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన కేరళ సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను అలరించాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారిని నిర్వాహకులు ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివా చౌదరి,బచ్చు మళ్ళీ, కేరళ వాసులు,కళాకారులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**– కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి...**



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 23(వార్తాప్రభ)**:ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి కి కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శాలువా కప్పి పూలబొకె అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి ,జి.వి.ఆర్, మార్కెట్ కమిటీ బోర్డు మెంబెర్స్ ఫణింద్ర కుమార్,దేవ సహాయం రవి, రేష్మ, దిండి అరవింద్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి,కనకయ్య ముదిరాజ్, నితీష్ గౌడ్, మొయిజ్, రాజు ముదిరాజ్, మనీ,శ్రీకాంత్ గుప్తా, దగడ్ రాజు, సోను, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కుమ్ము బాబురావు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరారీలో ఉన్న గంజాయి నిందితుని అరెస్ట్

**సిద్దిపేటసెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**:తేది: 10.09.2024 నాడు నమోదు అయిన గంజాయి కేసులో పరారీలో ఉన్న పర్కపల్లి ప్రణయ్ తం. రాంచంద్రం, వ. 19 సం.లు, కులం: ముదిరాజ్, వృ: విద్యార్థి, గ్రా: మిట్టపల్లి, మం: సిద్దిపేట అర్బన్ అనునతను ఈరోజు తేది: 23.09.2024 నాడు మద్యాహ్నం 1.00 గంట సమయంలో మిట్టపల్లి గ్రామశివారులో గంజాయి త్రాగుచు గంజాయి సరఫరా చేయుటకు గాను విజయ్ వాటర్ ప్లాంట్ వద్ద ఉన్నాడని సమాచారం వచ్చింది. వెంటానే పంచులతో సహా వెళ్ళగా ఒక వ్యక్తి రోడ్డుపై నిలబడి ఉండి పోలీస్ వాహనాన్ని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా వెంబడించి పట్టుకోని విచారించి, తనిఖీ చేయగా అతని వద్ద 21.52 గ్రాముల నిషేదిత గంజాయిని స్వాధీన పర్చుకోనినైనది. నిందితుడు గంజాయికి త్రాగడానికి అలవాటు పడి మరియు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయిని ఇతరులకు అమ్మడానికి నిర్ణయించుకొని దానికీ అనుగుణంగా తన ఒక పథకం ప్రకారం అరెస్టయిన నిందితులతో కలిసి గంజాయి అక్రమ వ్యాపారం చేస్తూ సిద్దిపేట పట్టణంలో ఇతరులకు ఎక్కువ ధరలకు అక్రమంగా అమ్ముతూ లాభం పొందుతున్నారు. స్వాదిన పరచుకున్న గంజాయి విలువ మొత్తం రూ. 700/- ఉంటుంది.

# ఎడిటోరియల్

## జగన్ కు మరో బిగ్ షాక్... ఈసారి బీజేపీ వంతు!

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైనప్పటి నుంచీ వైసీపీకి వరుస షాక్ లు తగులుతున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఎన్నికల ఫలితాలు వచ్చిన తొలినాళ్లలోనే పలు ప్రచారాలు జరిగాయి.. ఈ మధ్య అవి కాస్తా వాస్తవరూపం దాలుస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే ఇద్దరు రాజ్యసభ ఎంపీలు రాజీనామా చేసిన పరిస్థితి. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఎంపీ.. బైబై వైసీపీ అంటున్నారని తెలుస్తోంది.అవును... వైసీపీకి ఇటీవల కాలంలో వరుస షాక్ లు తగులుతున్నాయి. భారీ ఎత్తున పార్టీని వీడుతున్న ద్వితీయ శ్రేణి నేతలు ఒకెత్తు అయితే.. పార్టీకి రాజీనామా చేస్తున్న సీనియర్ లీడర్ల జాబితా మరొకెత్తు అన్నట్లుగా ఉంది. ఇటీవల బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయభాను లు వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వారి ఆప్షన్ జనసేన!ఇక ఇటీవల వైసీపీకి షాకిచ్చిన ఇద్దరు రాజ్యసభ ఎంపీలలో మోపిదేవి వెంకటరమణ ఆప్షన్ టీడీపీ అని ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. ఇలా ఇప్పటికే పలువురు వైసీపీ నేతలు పార్టీకి బై చెప్పి.. కొంతమంది టీడీపీలోకి, ఇంకొంతమంది జనసేనలోకీ వెళ్లిపోయారు. ఈ సమయంలో తాజాగా మరో ఎంపీ బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నరని తెలుస్తోంది. ఇప్పటికే డిస్కషన్స్ పూర్తయ్యాయని అంటున్నారు.వైసీపీ రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత ఆర్. కృష్ణయ్య పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన కృష్ణయ్యకు.. జగన్ తన పార్టీ నుంచి రాజ్యసభకు ఎంపిక చేశారు. అయితే... ఇప్పుడు తెలంగాణలో బీసీ ఓటింగ్ పై బీజేపీ ఫోకస్ పెట్టిందని అంటున్న నేపథ్యంలో... బీసీ సీఎం నినాదాన్ని ఇప్పటికే తెరపైకి తెచ్చింది.గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఎంట్రీ ఇచ్చి.. ఎనిమిది అసెంబ్లీ, ఎనిమిది లోక్ సభ సీట్లు గెలుచుకుంది. ఈ నేపథ్యంలో... పార్టీలో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని బలంగా భావిస్తుందని అంటున్నారు. ఇందులో భాగంగానే... ఆర్. కృష్ణయ్యను వైసీపీకి రాజీనామా చేసి తమ పార్టీలో చేరాలని బీజేపీ ఆహ్వానించిందని అంటున్నారు.వైసీపీకి రాజీనామా చేసి బీజేపీలో చేరితే.. తమ పార్టీ తరుపున ఏపీ నుంచి రాజ్యసభకు పంపుతామని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో కృష్ణయ్య ఈ ఆఫర్ కు ఆర్. కృష్ణయ్య సానుకూలంగా స్పందించారని అంటున్నారు.కాగా... గతంలో ఆరెస్సెస్ లో క్రియాశీలకంగా పనిచేసిన ఆర్ కృష్ణయ్య.. ఏబీవీపీ నుంచే బీజేపీ నేతలతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. అయితే.. గడిచిన రెండేళ్లుగా ఆయన వైసీపీ రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో... ఆయన పార్టీ మారుతున్నట్లు కొన్ని రోజుల క్రితం ప్రచారం జరిగింది. అయితే.. ఆ ప్రచారాన్ని కృష్ణయ్య ఖండించారు. మరి తాజా ప్రచారంపై కృష్ణయ్య ఎలా స్పందిస్తారనేది వేచి చూడాలి.

## దసరా మహోత్సవాలలో భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం సాయంత్రం దసరా మహోత్సవాలకు చేయవలసిన ఏర్పాట్లకు, పద్మావతి ఘాట్, కృష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, పున్నమి ఘాట్, భవాని ఘాట్, గిరి ప్రదక్షిణ ప్రాంతము పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శరన్నవరాత్రులకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేయవలసిన క్లోరక్ రూమ్, తాత్కాలిక మరుగుదొడ్లు, త్రాగునీరూ, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. క్లాక్ రూమ్ ఎక్కడెక్కడ పెడుతున్నారు తాత్కాలిక మరుగుదొడ్లు ఎక్కడ ఉండబోతున్నాయి, వాటి నిర్వహణ, ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఎక్కడెక్కడ కల్పిస్తున్నారు భవాని భక్తుల రెడ్ క్లాత్ కొరకు ఏర్పాటు చేయవలసిన కన్వీనర్ బెల్ట్ తదితర అంశాలపై అధికారులతో మాట్లాడి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి సౌకర్యార్థం 9 ప్రాంతాలలో 150 తాత్కాలిక మరుగుదొడ్లు , 6 క్లార్క్ రూమస్, 25 ప్రాంతాలలో త్రాగున్నీరు ఏర్పాటు, 1100 పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య నిర్వహణ, విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పాటు చేస్తూ భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

## ముఖ్య మంత్రి సహాయనిధికి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రటిక్ 8,65,616 లక్షలు

● అభినందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 23(వార్తాప్రభ)**ప్రపంచ వ్యాప్తంగా అందరి అభిమానాన్ని పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వీరవల్లి వాణి విధ్యానికేతన్ లో ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ కాంట్రిబ్యూషన్ 8,65,000 గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చేతికి అందించారు. అహర్నిశలు శ్రమించి వ్యక్తి చంద్ర బాబు నాయుడు అని ప్రశంసించారు. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. యార్లగడ్డ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు యాజమాన్యం కలసి వరద బాధితుల కోసం కలక్ట్ చేసినందుకు వారందరికీ పేరపేరునా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, సాయి గౌతమ్ దుట్టా శివాన్నారాయణ, వాణి విద్యా నికేతన్ నందిగం రవి కుమార్, విశ్వకవి హైస్కూల్ కె యస్ ఎస్ ముఖర్జీ, కొమ్మినేని రామ కృష్ణ శ్రీనివాసరావు, గొల్లపూడి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కూటమి ప్రభుత్వ లక్ష్యం!!!

- ప్రతి చిన్నారి మహిళకీ పోషకాహారం - రక్త హీనత సమస్యను అధిగమిస్థాం.

- మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి





**మచిలీపట్నం సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మహిళలు చిన్నారులను వేధిస్తున్న రక్తహీనత సమస్యను పారద్రోలడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నడుచుకుంటూందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని శారదానగర్లో సోమవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో పాల్గొన్నారు. చిన్నారులకు అన్నప్రాసన చేసి పోషకాహారాన్ని అందించారు. పలువురు గర్భిణులు బాలింతలకు పోషకాహారం అందించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రక్తహీనత అనే సమస్యతో ఏ ఒక్కరూ బాధపడకుండా చూడడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందుకే ప్రతి ఒక్కరికీ పోషకాహారాన్ని అందిస్తున్నాం అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం మా లక్ష్యం. అక్కడక్కడా నమోదవుతున్న రక్తహీనత సమస్యలను పరిష్కరించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు బండి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ సిడిపిఓ గ్లోరీ డివిజన్ ఇంచార్జ్ అమీర్ బాజానీ ఆరిఫ్ దేవర ప్రసాద్ శీలం రమేష్ దాదా రమేష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వసంతకుమారి లతీపున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**కనిగిరి సెప్టెంబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ ను శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ సోమవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో వెనుకబడ్డ కనిగిరిని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు. ఆర్డీఎస్ స్కీం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో త్రీ



ఫేస్ కరెంటు, 9 గంటల ఉచిత కరెంటు రైతులకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో అభివృద్ధి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధే అజెండా గా, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని 100 రోజుల పాలనలో వెయ్యి అడుగులు వేసి సంక్షోభంలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అనంతరం కనిగిరి గవర్నమెంట్ హాస్పటల్లో నూతనంగా నిర్మించిన ఓపి బ్లాక్ ను మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో నూతనంగా ప్రారంభించిన ఆపరేషన్ థియేటర్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ,కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఆర్డిఓ జాన్ ఇర్విన్, తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, గాయం తిరుపతిరెడ్డి, షేక్ షరీఫ్,అధికారులు, టిడిపి శ్రేణులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులు 5 కోట్ల రూపాయల సీసీ రోడ్లతో పామూరు పట్టణానికి మహర్దశ

● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




**కనిగిరి సెప్టెంబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఉపాధి హామీ నిధులతో మంజూరైన 5 కోట్ల రూపాయల సీసీ రోడ్లను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివి మనోహర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో వెనుకబడ్డ కనిగిరి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉగ్ర నరసింహారెడ్డి సారాధ్యంలో నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్లు లేని గ్రామాలుగా చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీలకు నిధులు మంజూరు చేశారని, అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపు కల్పనతో సంకల్పం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో జాన్ ఇర్విన్ , పంచాయతీ అధికారులు,పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బైరెడ్డి జయరామిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, బొల్లా నరసింహారావు, షేక్ ఖాజా రహమతుల్లా, మెంటా నరసింహ, పోక నాయుడు, వాయినేని రాఘవ టిడిపి శ్రేణులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న ఐదేళ్లు ప్రజలు సుపరిపాలన చూస్తారు

● గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 23(వార్తాప్రభ)**రానున్న ఐదేళ్లు ప్రజలు సుపరిపాలన చూస్తారని గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు .సోమవారం సాయంత్రం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బాపులపాడు మండల లోని వీరవల్లి, బండారు గూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను వివరించి మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించారు . ప్రజా వేదిక నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల కూటమి పాలనలో ప్రజలు అందుకున్న లబ్ధిపై నేరుగా లబ్ధిదారులతో మాట్లాడేందుకు గాను సీఎం చంద్రబాబు ఇది మంచి ప్రభుత్వం పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.సంక్షేమం అభివృద్ధి వేగంగా చేస్తూ వంద రోజుల పాలనలోనే ప్రజల మన్ననలు పొందడం కూటమి ప్రభుత్వం ఘనత అన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే వృద్దులు వికలాంగులకు పింఛన్లు , ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని అన్నారు . ఐదు రెట్లు బడ్జెట్ పెంచిన చరిత్ర చంద్రబాబు ఒక్కడికే మాత్రమే ఉందన్నారు . ప్రజలకు సేవ చేయటానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు . వీరవల్లి గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు . గ్రామల అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటామని స్పష్టం చేశారు.మల్లవల్లి పారిశ్రామిక వాడ భవిష్యత్ లో అభివృద్ధి చెంది రాష్ట్రానికే తలమానికంగా మారుతుందని చెప్పారు .ఈ కార్యక్రమంలో వీరవల్లి తెలుగు దేశం పార్టీ పార్టీ ప్రసిడెంట్ లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ , జన సేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు , సర్పంచ్ అనిత , నీటి పారుదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ , గుండపనేని ఉమా ప్రసాద్ , బచ్చుల బోస్ , వేములపల్లి శ్రీనివాసరావు , పుట్టా సురేష్ ,లంకా అజయ్ , పార్టీ పెద్దలు వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

## అబాకస్ కాంపిటీషన్ లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):**-ఇటీవల వేగంగా లెక్కలు చేసేందుకు అత్యంత ప్రాచుర్యం పొందిన అబాకస్ కాంపిటీషన్ లో మండల పరిధిలోని గుంటుపల్లి సెయింట్ ఆన్స్ విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ప్రముఖ సంస్థ గూగోల్ ఫ్లక్స్ ఎడ్యుటెక్ సంస్థ వారి నిర్వహించిన కాంపిటీషన్లో 10 నిమిషాలలో 90 లెక్కలు చేసి తమ ప్రతిభను చూపారు. ఆగస్టు 29న పాఠశాలలో గూగోల్ ఫ్లక్స్ ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో 1 నుండి 5వ తరగతి వరకు అబాకస్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్ లో 5 తరగతికి చెందిన విద్యార్థి 10 నిమిషాలలో 90 లెక్కలకు సరైన సమాధానం రాసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా సోమవారం నాడు పాఠశాలలో బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ రోసిలీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా విద్యార్థులు వేగవంతంగా లెక్కలు నేర్చుకోవాలని,అందుకు అబాకస్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గూగోల్ ఫ్లక్స్ ఎడ్యుటెక్ సంస్థ ప్రతినిధి స్వప్న, పాఠశాల అబాకస్ ఉపాధ్యాయురాలు షేక్ మెహబూబి,పాల్గొన్నారు.

## ఇంటర్ స్కూల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెంసెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**:రెడ్డిగూడెం హై స్కూల్ లో జరిగిన రెడ్డిగూడెం మండల ఇంటర్ స్కూల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ సభలో నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మనిషి శక్తిని కొత్త పుంతలు తొక్కించడంతోపాటు మనోరంజక సాధనాలలో భాగమైపోయాయి అని సాంప్రదాయకమైన ఆటల కంటే ఆధునిక ప్రపంచం గుర్తించిన ఆటల పోటీలలో ప్రావీణ్యం సంపాదిస్తే పేరు ప్రఖ్యాతులతో పాటు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని శారీరక సామర్థ్యం తో పాటు మానసిక ఉల్లాసం మానసిక ఆరోగ్యం కలుగుతాయని ఆరోగ్యంగా జీవితాన్ని గడుపుతారని నాగేశ్వర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూనపరాజపర్వ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం-నాగేశ్వర రెడ్డి




**రెడ్డిగూడెం సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)**::రెడ్డిగూడెం మండలం కూనప రాజు పర్వ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపి మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సమాధార్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిపాలనకు వందరోజులు పూర్తయ్యాయని పెన్షన్ల పెంపు మెగా డీఎస్సీ అన్న క్యాంటీన్లు అమరావతి పోలవరానికి నిధులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేసిందని వంద రోజుల్లో 100 కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేసిందని నాగేశ్వర రెడ్డి అన్నారు. కూనపరాజు పర్వలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు చెబుతూ కరపత్రాలు పంచి స్టిక్కర్లు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాలనీలో అస్తవ్యస్తంగా వరద నష్టం నమోదు

అధికారుల మధ్య సమన్వయ లోపం

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 22 (వార్తా ప్రభ)** పట్టణంలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా వేపల వాగు పొంగడంతో ఆర్టీసీ కాలనీవాసులు తీవ్రంగా





నష్టపోయారు. ప్రతి కుటుంబంలోనూ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు వరద నష్టం జరిగింది. కానీ వరద నష్టం నమోదు అస్తవ్యస్తంగా ఉందని. అనేకమంది గృహాలలో అధికారులు వరద నష్టం నమోదు చేయలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఇంకా 25 శాతం పైన గృహాలలో వరద నష్టం నమోదు చేయలేదని. కాలనీవాసులు నిండా మునిగిపోతే ఇంతవరకు ప్రభుత్వం నుండి నిత్యవసర సరుకులు తమకు అందలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. వరద నష్టం నమోదు వేయడానికి కాలనీ పై అవగాహన ఉన్న సిబ్బందిని నియమించకపోవడం వల్ల. వరద నష్టం నమోదు చేసే సమయంలో స్థానిక నాయకులకు సమాచారం లేకపోవడం వల్ల ఎంతోమంది నష్టపోయే పరిస్థితి ఉందని . ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి కాలనీవాసులకు నిత్యాసర సరుకులు అందజేయాలని. కాలనీలో వరద నష్టం పై మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి నమోదు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న పారామౌంట్ ఇండస్ట్రీస్ అధినేత వెనిగళ్ళ సురేష్

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 23 (వార్తప్రభ)** పారామౌంట్ ఇండస్ట్రీస్ అధినేత వెనిగళ్ళ సురేష్ మరోసారి మానవత్వం చాటుకున్నారు . వరదల కారణంగా పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన కొత్త భవదీప్ (12) కాలు పోగొట్టుకొని విజయవాడ అంకుర హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడని ఆదివారం సామాజిక మాధ్యమాలలో ప్రచారం అవడంతో. మానవత్వంతో స్పందించి కొత్త నాగరాజు కుమారుడి ఆరోగ్య ఖర్చులు నిమిత్తం. రూ 1,00,000/-(ఒక లక్ష రూపాయిలు ) అందించనున్నట్లు తెలిపారు. పారామౌంట్ ఇండస్ట్రీస్ అధినేత వెనిగళ్ళ సురేష్ కు కొత్త నాగరాజు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు రావాలని బాలుడు తండ్రి కొత్తా నాగరాజు కొరుతున్నారు. బాలుడి తండ్రి కొత్తా నాగరాజు ఫోన్ నెంబర్ 7075915789



# ఎమ్మెల్యే ఉగ్ర, మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితులకు లూనా జుబీన్ సహాయం అందజేత




**కనిగిరి సెప్టెంబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సిసి రోడ్ల శిలాఫలకం ఆవిష్కరణకు సోమవారం విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ల ఆధ్వర్యంలో పామూరు పట్టణానికి చెందిన లూనా జుబీన్ ఇటీవల విజయవాడలో వరదల బీభత్సానికి నిరాశ్రయులైన వరద బాధితులకు తన వంతు సహాయంగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి లూనా జుబీన్ ను అభినందించారు. రజియా, షాహేరా, రవణమ్మ పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యం

## 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీఏ ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యమవుతుందని, తద్వారా రాష్ట్రం అప్పటికి అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి దేశంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుందని 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య చెప్పారు. సోమవారం 135వ నెంబర్ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాధురి లావణ్య మాట్లాడుతూ ప్రజల్లో టెక్నాలజీ, సైన్స్ ,ఎకో ఫ్రెండ్లీ, మొబైల్ మెడిసిన్ వంటి కీలక మార్పుల ద్వారా స్వర్ణాంధ్రను సుసాధ్యం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందన్నారు. అన్ని రంగాల్లో ఏపీ ప్రజలు అభివృద్ధి చెందుటకు స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేయడం జరుగుతోందని చెప్పారు. తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామాగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలిచిందని కొనియాడారు. సీఎం చంద్రబాబు విజన్ ఉన్న గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వివెంసి ఏఈ అహ్మద్, డ్వాక్రా గ్రూపుల అధికారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

**మహారాజశ్రీ మచిలీపట్నం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

I.A. No. 476/2022, I.A. No. 477, I.A. No. 478/2022 In O.S. No. 150/2000

Between :-

దొడ్డా మానషి మోహన్ దాస్ యిమ్మానియేల్ ... పిటీషనరు/వాది

And

దొడ్డ విద్యావతి మరి 14 మంది ... రెస్పాండెంట్లు/ప్రతివాద్లు

**12వ రెస్పాండెంటు :**
దొడ్డ జోయ్ విమల, W/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, రిటైర్డ్ టీచర్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

13వ రెస్పాండెంటు :
దొడ్డ రత్న భూషణ్ రాయ్, S/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

14వ రెస్పాండెంటు :
దొడ్డ సుమన్ సుభాష్, S/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

15వ రెస్పాండెంటు :
దొడ్డ కరెన్ షారహ్ శిల్ప, S/o. (లేటు) ఆంథోని నిత్యానందరావు, క్రిస్టియన్, డోరు నెంబరు 4-2, జూబ్లీ విల్లా, సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం, కొత్తగూడెం.

పై నెంబరులో పై అడ్రస్సు గల 12 to 15 రెస్పాండెంట్లుకు నోటీసు నిమిత్తం ది. 16-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై అడ్రస్సులు గల 12 to 15 రెస్పాండెంట్లు ది. 16-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 16-10-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు/వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.

**20-09-2024**

# సర్వ మత ప్రజల మనోభావాలు దెబ్బ తీసిన జగన్ ను తక్షణం అరెస్ట్ చేయాలి

- విజయవాడఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- జగన్ కి తెలిసింది ఒక్కటే డబ్బు సంపాదన
- గత ప్రభుత్వంలో తిరుమలలో తీవ్ర అపచారం
- జగన్ పప్పు కూడా కాదు..పనికిరాని పప్పు
- తిరుమల లడ్డు కల్తీ విషయంలో వెల్లంపల్లి బాధ్యుడే
- ప్రధాని మోదీకి జగన్ రాసిన ఉత్తరం హాస్యస్పదం...
- ఉత్తరంలో సిబిఐ విచారణ అంశం ప్రస్తావించని జగన్
- వరదల్లో కూడా జగన్ బురద రాజకీయం
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం
- ప్రసాద్ పథకం కింద కనకదుర్గమ్మ ఆలయం అభివృద్ధి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి )**జగన్ జీవితం అబద్దాల మయం.. జగన్ కి తెలిసింది ఒక్కటే డబ్బు సంపాదన. అందుకోసం ఎలాంటి దారుణాలకైనా వెనకాడడు. ఎవరి మనోభావాలు పట్టించుకోడు. అందుకే తన పాలనలో కలియుగ దైవం తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించాడు. తిరుపతి లడ్డు ప్రసాదాన్ని రాష్ట్రంలో ప్రజలందరూ మతాలకీ అతీతంగా క్రైస్తవులు, ముస్లిమ్స్ ఇష్టపడతారు. అందరీ మత విశ్వాసాలను దెబ్బతీసి, వారి మనోభావాలతో ఆడుకున్న ఎమ్మెల్యే జగన్ ను తక్షణం అరెస్ట్ చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ డిమాండ్ చేశారు.తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన బాధ్యులను అరెస్ట్ చేయాలని కోరుతూ, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల చూపిస్తున్న ఆదరణ తెలిపేందుకు ఎంపి కేశినేని శివనాథ్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, టిడిపి నాయకులతో కలిసి గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్ పాలనలో అవినీతి తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ చేసేంతగా శృతి మించిందని మండిపడ్డారు. ఇప్పటి వరకు తిరుమలలో జరగని అపచారం జగన్ పాలనలో జరిగిందన్నారు. ప్రధాన మంత్రి మోదీకి రాసే ఉత్తరంలో సిబిఐ ఎంక్వైయిరీ కోరతానన్న జగన్...ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రాసిన ఉత్తరం చాలా హాస్యస్పదంగా వుందన్నారు. తను తప్పు చేయలేదని చెబుతున్న జగన్ దమ్ముంటే సిబిఐ ఎంక్వైయిరీ వేయించుకోని తన నిజాయితీ నిరూపించుకోవాలన్నారు. లడ్డు కల్తీ విషయంలో ఆనాటి దేవదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కూడా బాధ్యుడేనన్నారు. మతాలకు అతీతంగా భక్తుల మనోభావాలు ఎవరైనా గౌరవించాలి. కానీ జగన్ మాత్రం తిరుమల ప్రతిష్టను కావాలనే అప్రతిష్ట పాలుజేశాడని మండిపడ్డారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసిన దోషులను రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కాదు..ప్రజలు కూడా శిక్షించటానికి సిద్దంగా వున్నారని తెలిపారు. అందుకే కొన్ని ప్రజా సంఘాలతో కలిసి ప్రజలు జగన్ ఇంటి వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. జగన్ హయంలో తిరుమల ఆలయంలో లడ్డు కల్తీ విషయం ఒక్కటే కాదు..ఎన్నో అపచారాలు, ఘోరాలు జరిగాయి..వాటిన్నింటీని వెలికి తీసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. జగన్ హయంలో రాష్ట్రంలో హిందు దేవాలయాలపై, చర్చ్ లపై , మజీద్ లపై జరిగిన దాడులపై ఆస్తుల ఆక్రమణ పై కమిటీ వేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. క్లోజ్డ్ రూమ్ లో ప్రెస్ మీట్స్ పెట్టే జగన్ కి ఆలు గడ్డకు ఉల్లి గడ్డకు తేడా తెలియదన్నారు. అలాగే జగన్ పప్పు కూడా కాదు..పనికిరాని పప్పు అంటూ ఎద్దేవా చేశారు. ఇక విజయవాడకి జలీల్ ఖాన్ నాయకత్వంలో హజ్ హౌస్ తీసుకువస్తే ఒక తట్టెడు మట్టి కూడా జగన్ వేయలేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి ఈవిషయం తీసుకువెళ్లి విజయవాడలో హజ్ హౌస్ ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. ఇక జగన్ మాటలు, డ్రామాలు నమ్మటానికి ప్రజలు సిద్దంగా లేరని తెలిపారు. జగన్ అధికారం కోల్పోయిన నాటి నుంచి అధికారం కోసం తాపత్రయపడుతున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ అర్ధమైందన్నారు.

**ఇది మంచి ప్రభుత్వం కు బ్రహ్మరథం** వరదల్లో కూడా బురద రాజకీయం చేసిన ఘనత జగన్ కే చెల్లుతుందన్నారు. ముంపు ప్రాంతాల్లో నీళ్లల్లోకి దిగకుండా రెండు నిమిషాలు పోటోషూట్ కి పోజులిచ్చి వెళ్లిపోయాడన్నారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన ఆకృత్యాలు, అవినీతి చూస్తే రాష్ట్రం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే జగన్ వరద బాధితులకి కోటి రూపాయలు ప్రకటించి కమిటీ వేశాడు..ఆ కమిటీ ఎప్పుడు నిర్ణయిస్తుందో తెలియని పరిస్థితి వుందన్నారు..విజయవాడ కి వచ్చిన వరదలు చూసిన రాష్ట్ర ప్రజలు విరాళాల రూపంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దాదాపు 400 కోట్ల రూపాయలు పంపించటం చూస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు పై రాష్ట్ర ప్రజలకు ఎంత నమ్మకం, విశ్వాసం పెట్టుకున్నారో అర్ధమవుతుందన్నారు. . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీయే ప్రభుత్వంలో వంద రోజుల పాలన పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వరద ముంపుకి గురైన 56వ డివిజన్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తే ప్రజలు వరద సమయంలో చంద్రబాబు చేసిన సహాయ కార్యక్రమాలు గుర్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజలు స్వచ్ఛదంగా ముందుకి వచ్చి వారి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ వారేఅంటించుకుంటున్నారన్నారు. బుడమేర ముంపు కారణంగా నష్టపోయిన బాధితులందరికీ నష్టపరిహారం అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. వరద ముంపుకి గురైన బాధితుడు ఏమి కోరుకుంటాడో అదే విధంగా బాధితులందరికీ సహాయ చర్యలు వుండే విధంగా చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు.వరద కారణంగా ముంపుకి గురైన ప్రతి ఇంటిని సర్వే చేసి ప్రతి బాధితుడికి నష్టపరిహారం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలోనే మొదటి సారిగా వరద బాధితుల్ని ఆదుకునేందుకు వందరకాల కేటగిరులు ఏర్పాటు చేసి అందరికీ నష్టపరిహారం వచ్చేలా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వరద కారణంగా విజయవాడలో ముంపుకి గురైన 32 డివిజన్స్ లోని రోడ్లు ,ఇళ్లు బురద తో నిండిపోతే 300 ఫైరింజన్స్ తో శుభ్రపర్చటం దేశంలోనే ప్రప్రధమన్నారు. వరద కారణంగా నష్టపోయిన ప్రతి బాధితుడ్ని ఆదుకునే కార్యక్రమం దేశ చరిత్రలో మొదటిసారిగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రరాష్ట్రంలోనే జరుగుతుందన్నారు.

**శరవేగంగా దసరా ఉత్సవ ఏర్పాట్లు**విజయవాడలో కనకదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నట్లు ఓ ప్రశ్నకు ఎంపి కేశినేని శివనాథ్ బదులిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవ పోస్టర్ ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి తిరుమలలో వుండటం వల్ల ఈ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్రంలో తిరుమల తర్వాత అత్యంత ప్రసిద్దిగాంచిన దేవాలయం కనకదుర్గమ్మ ఆలయం..ఈ ఆలయం రాష్ట్ర రాజధాని ప్రాంతంలో వుండటం నగరవాసుల అదృష్టం..దసరా అనంతరం ఆలయాన్ని పరిశీలించి ఆలయ అబివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ అభివృద్ధికి కేంద్ర పథకం ప్రసాద్ కింద వంద కోట్లు రూపాయలు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ పాల్గొన్నారు.

# రేషన్ షాప్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి!!!

- మీకోసం లో జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నేషనల్ ప్రొడక్షన్ డిస్ట్రిబ్యూషన్ స్కీమ్ డీలర్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా శాఖ కు చెందిన రేషన్ డీలర్లు ప్రజా సమస్య పరిష్కార వేదిక మీకోసంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ ఇచ్చిన వినతిపత్రంలో రేషన్ డీలర్ల సమస్యలు డిమాండ్స్ ను త్వరితగతిన పరిష్కరించాలని డీలర్లు కోరారు. ఈ సందర్భంగా డీలర్ల డిమాండ్ లు వైట్ కార్డు దారుల సౌకర్యార్థం రేషన్ డీలర్ల షాపులను పెంచాలని మంత్రి మండల తీర్మానాన్ని త్వరగా అమలు పరచాలని కోరారు. గ్రామీణ ప్రాంతం తాలూకా మున్సిపాలిటీ ప్రాంతాలలో రేషన్ కార్డుల నిత్యాసర సరుకులు పంపిణీ విధానాల్లో బిపిఎల్ కార్డులకు ఉన్న కమిషన్ ఎపీఎల్ కార్డు కూడా అమలు పరచాలని జాయింట్ కలెక్టర్ కోరారు.కార్మిక వేతన చట్టం ప్రకారం ఒక కుటుంబం జీవించడానికి గ్రామీణ ప్రాంతాల 18,500 నగర ప్రాంతంలో 24500 రూపాయలు అవసరమని రేషన్ డీలర్ల కుటుంబానికి జీవించడానికి సరిపడా ఆదాయం కల్పించాలని ఆహార భద్రత చట్టం డీలర్ల కుటుంబం అతి సామాన్యంగా జీవించడానికి సరిపడా ఆదాయం వచ్చే విధంగా బిపిఎల్ కార్డులను సంఖ్యను అన్ని ప్రాంతాలలో పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సిహెచ్ కాసిం, కృష్ణ, శేఖర్, కిషోర్, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన ప్రభుత్వం

- బాలుడిని హాస్పిటల్ లో పరామర్శించిన శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
- బాలుడి వైద్యానికి సహాయం చేయాలని అధికారులకు ఆదేశం

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ)** జగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ



కాలనీలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా బాలుడికి కాలు పూర్తిగా తొలగించి మరో కాలికి ఇన్ఫెక్షన్ సోకడంతో హాస్పటల్లో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితిని ఆదివారం పలు సామాజిక మాధ్యమాలలో మరియు సోమవారం దినపత్రికలలో వార్తలు రావడం వల్ల స్థానిక శాసనసభ్యులు శ్రీరామ రాజగోపాల్ తాతయ్య విజయవాడ అంకుర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలుడు కొత్తా బవదిప్ (12)ని హాస్పటల్లో పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అక్కడే ఉండి వైద్యులతో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ కు అవసరమైన పేపర్లను అక్కడికక్కడే పూర్తి చేసి సీఎమ్ఓ కార్యాలయానికి పంపించారు. బాలుడి వైద్యానికి అవసరమయ్యే ఖర్చును ప్రభుత్వ భరిస్తుందని ధైర్యంగా ఉండాలని బాలుడి కుటుంబ సభ్యులకు ఆయన తెలియజేశారు.

**ఆశ్చర్యం వ్యక్తం చేసిన హస్పటల్ యాజమాన్యం** బాలుడి ఆరోగ్యం కోసం సాక్షాత్తు శాసనసభ్యులు రోజు మొత్తం అక్కడే గడిపి బాలుడి ఆరోగ్యం పై తీసుకుంటున్న బాధ్యత పట్ల హాస్పటల్ యాజమాన్యం వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



**విచారణ చేసిన అధికారులు** దీనిపై స్పందించిన ప్రభుత్వ అధికారులు 24 గంటలు గడవకముందే జిల్లా కలెక్టర్ సృజన, డీఎంహెచ్ఓ సువాసిని ఆదేశాలతో బాలుడి ఇంటి వద్ద మరియు హాస్పటల్లో తమ విచారణ పూర్తి చేశారు. బాలుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

**ప్రకటన**

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

O.S. No. 53/2021

Between :-

సమ్మెట వెంకట సత్య ప్రసాద్ ... వాది

And

అర్జా అజ్మత్ మరి 3 గురు ... ప్రతివాద్లు

**4వ ప్రతివాది :**
జోహర జీనత్, D/o. మహమ్మద్ మస్తాన్ హుస్సేన్, ముస్లిం, డోరు నెంబరు 30-181, మలకాపట్నం, మచిలీపట్నం, బందరు JCJC, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరులో పై అడ్రస్సు గల 4వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం ది. 18-10-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై అడ్రస్సు గల 4వ ప్రతివాది ది. 18-10-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

**వాయిదా తేది : 18-10-2024**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
**శిర్విశెట్టి నగధరనాథ్**
వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.

**20-09-2024**

# బొర్రా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

– మాజీ జడ్పీటీసీ సభ్యుడికి నివాళులర్పించిన రఘువీరారెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొర్రా వెంకటేశ్వరరావు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎన్.రఘువీరా రెడ్డి అన్నారు. కొండపల్లిలో ఇటీవల మరణించిన బొర్రా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. బొర్రా చిత్రపటం వద్ద పుష్పములు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీరా మాట్లాడుతూ తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన బొర్రా వెంకటేశ్వరరావు నిజాయితీ, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. ఆయన సాధన కోసం కుమారుడు, కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ కృషి చేయాలని కోరారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్.ఎస్.రాజు, ధనేకుల మురళీ మోహన రావు, మువ్వ మోహన రావు, గొల్లు కృష్ణ, పోతురాజు ఏసుదాసు, అక్కల నాగేంద్ర ప్రసాద్, చెరుకు ఆనందరావు, కృష్ణ, మేడ సురేష్ తదితరులు ఉన్నారు.

# ఎంపీడిఓ రామకృష్ణ నాయక్ కు బిజెపి నేతల సత్కారం

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇటీవల సంభవించిన వరద విపత్తుకు ఇబ్రహీంపట్నం మండలం లోని పలు గ్రామాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వరద సమయంలో ప్రజలకు ఇబ్రహీంపట్నం ఎంపీడిఓ రామకృష్ణ నాయక్ అండగా నిలిచారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైనచోట్ల సహాయ చర్యలు నిర్వహించారు. వారియర్ గా అందరి మన్ననలు అందుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు ఆయన్ని ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు పయ్యావుల రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు బీజేపీ నేతలు. శాలువా కప్పి సత్కరించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని బహుకరించారు.ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేతనకొండ వార్డు సభ్యురాలు పయ్యావుల జయలక్ష్మి,బీజేపీ నేతలు కృష్ణ మోహన్,పాటి జయలక్ష్మి, నడకుడిటి కృష్ణరాజు ఇతర నేతలు పాల్గొన్నారు.



## చిట్టినగర్ బిల్డింగ్ మరియు పెయింటర్స్ కార్మికుల నూతన కార్యవర్గంఎన్నిక""అధ్యక్షుడిగా మేదర్ శ్రీను



**విజయవాడ పశ్చిమసెప్టెంబర్ 23 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ శ్రీ గౌతమ్ పబ్లిక్ స్కూల్ క్యాంపస్ లో బిల్డింగ్ లో పెయింటింగ్ కార్మికుల నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుడు.నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ.నూతన కార్యవర్గానికి వాళ్లకి చేపట్టిన బాధ్యతలు పదవులు ఏ విధంగా బాధ్యతలు నిర్వహించాలి సంఘానికి సమాజంలో మంచి పేరు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగానడుచుకోవాలని పిలుపునిచ్చారు.యూనియన్ అనేదానిపై. కార్మికులకు పూర్తి అవగాహన కల్పించారు... చిట్టినగర్ బిల్డింగ్ అండ్ .పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు. మేదర శ్రీనివాసరావుమాట్లాడుతూ చిట్టినగర్ బిల్డింగ్ పెయింటర్స్ యూనియన్ స్థాపించి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. చిట్టినగర్ బిల్డింగ్ పెయింటర్స్ తాపీ పని కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమం జరిగిందని 2024 సెప్టెంబర్ నెల నుండి నూతన కమిటీ బాధ్యతలుచేపడుతున్నారు .ఇకనుంచి ఈ కమిటీ ద్వారా బిల్డింగు పెయింటర్స్ మరియు తాపీ పని కార్మికులకు ఎటువంటి ఇబ్బంది ఎటువంటి కష్టాలు వచ్చినా సరే మీతో కలిసి మన సమస్యను పరిష్కరించే విధంగా ప్రయాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ నూతన కమిటీ సమావేశంలో పోతిన బేస్ కంటేశ్వరుడు మాట్లాడుతూ కార్మికులకి ఎప్పుడూ ఒక యూనియన్ అండగా ఉంటేనే వాళ్ళ పనులు జరుగుతాయని. మీ కార్మికులంతా ఎప్పుడు ఒక తాటిపై ఉండి కలిసికట్టుగా ప్రయాణం చేస్తే యూనియన్ కి బలం పెరుగుతుంది. కాబట్టి . రంగులు పని తాపీ పని చేసే కార్మికులకు ఎప్పుడు యూనియన్ కలిసి ప్రయాణించే విధంగా ఉండాలని పోతిన బేస్ అన్నారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. బిజెపి పార్టీ నాయకుడు పట్నాయక్ శివకుమార్ మరియు.. పెద్ద ఎత్తున కార్మికులు..తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా బంధువు. బొమ్మసాని సుబ్బారావు సొంత నిధులతో 43 డివిజన్లో 60 కుటుంబాలకు

# నిత్యవసర సరుకులు పంపిణీ..

### నియోజకవర్గ సరిహద్దులు దాటి మానవత్వం చాటుకున్న బొమ్మసాని సుబ్బారావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాను ఉంటుంది గొల్లపూడి లో తన నివాసం మైలవరం నియోజకవర్గంలో తనకు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కనీసం ఓటుబ్యాంకు లేదు....ఉన్నది ఒక్కటే..మానవత్వం... అందుకే నియోజకవర్గ పరిధిలోనే గురి గీసుకోకుండా సరిహద్దు దాటి వరద బాధితులకు అండగా నిలబడ్డ బొమ్మసాని చేయూతకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 43 వ డివిజన్ల తెలుగుదేశం పార్టీ నాయకులు పువ్వుల కాంతారావు పువ్వుల సలోమి. వారి సూచనల మేరకు 43వ డివిజన్లో వరద ప్రభావం వచ్చిన సమయంలో స్థానికంగా ఉన్న వరద ముప్పుకి గురై నష్టపోయిన మధ్య తరగతి కుటుంబాలకు.. గొల్లపూడి ప్రజల ఆత్మ బంధువు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మసాని సుబ్బారావు తన సొంత నిధులతో,60,కుటుంబాలకు పైగా నిత్యవసర వస్తువులు తో పాటు. మరియు ఆడవాళ్లకు చీర.. మగవాళ్లకు పంచ. మరియు ఒక దుప్పటి ఒక టవలు. కుటుంబానికి సరిపడా నిత్యవసర సరుకులు టిడిపి నేతలు పువ్వుల కాంతారావు. పువ్వుల సలోమి దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా సలోమి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అనేక సంవత్సరాలుగా నిత్యం ప్రజలకు అన్ని విధాల సాయపడి విధంగా సహకరిస్తున్నటువంటి వ్యక్తి.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దగ్గర మైలవరం గొల్లపూడి ప్రాంతాల్లో సేవకుడుగా గుర్తింపు పొందిన మనిషి గొల్లపూడి వాసుల ఆత్మబంధువు టిడిపి నేత బొమ్మసాని సుబ్బారావు మన 43వ డివిజన్లో వరద బాధితులకు సాయం అందించడం చాలా సంతోషంగా ఉందని సలోమిఅన్నారు.

## బడి అంటే!!...




బడి అంటే బందీఖానా
ఏమాత్రం కాదు మానవా!
స్వేచ్ఛగా విహరించు బాలల
తల్లి మెత్తని ఒడి ఎరుగవా!
గురుదేవులు కొలువుదీరే
మహత్తరమైన రాజకోట
విజ్ఞానం పరిఢవిల్లే
పాఠశాలే పూలతోట
మస్తకాలు వెలిగింపజేయు
పుస్తకాలు పఠించే చోటు
అక్కడకెళ్లితే విజయము
జీవితాల్లో ఉండదు లోటు
ఉత్తమ పౌరులుగా తీర్చే
పాఠశాలే కార్యశాల
భవితకు బంగరు బాటలేయు
కేంద్రాలయమే పాఠశాల
చిరు దేవతల దేవాలయము
గురు బ్రహ్మల ఉండే భవనము
రండీ!! చిన్నారులారా!!
అందరికడి దర్శనీయ స్థలము

**-గద్వాల సోమన్న**
9966414580



వరద బాధితుల సహాయార్థం మైలవరం పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు కలిసి విరాళాలుగా సేకరించిన 4 లక్షల రూపాయలను చెక్కు రూపంలో సోమవారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు కు ఐతవరంలోని ఆయన నివాస గృహంలో వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎం.శ్రీనివాసరావు, పి. రాజారెడ్డిలు, ఎస్ ఎస్ కె పాఠశాల అధినేత గొల్లపూడి మోహనరావు తో కలిసి అందజేశారు.

**- వార్తా ప్రభ ప్రతినిధి-మైలవరం**

# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల బదిలీలు

**విజయవాడ, సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)**: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలమేరకు రాష్ట్రంలోని జోన్-I పరిధిలో వివిధ కోర్టులలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా పనిచేస్తున్న దిగువ తెలిపిన పలువురిని బదిలీ చేస్తూ విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ & అదనపు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ప్రెసిడెంట్ శ్రీ పి. రామకోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ (ఎక్సైజ్) కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ సిహెచ్. జగదీష్ కుమార్‌ను ముమ్మిడివరంలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ (ఎక్సైజ్) కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. ముమ్మిడివరంలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ (ఎక్సైజ్) కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి ఎన్.ఎన్. రాధికను కాకినాడలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ (ఎక్సైజ్) కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. తునిలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి ఎన్. సునీతను అమలాపురంలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. అమలాపురంలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ రాజశేఖర్‌ను రాజమహేంద్రవరంలోని 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు.రాజమహేంద్రవరంలోని 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి కెఎస్ఎస్ లక్ష్మీదేవిని తునిలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. పాలకొల్లులోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి ఎం. జయసింధును నిడదవోలులోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. నిడదవోలులోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ బి. గంగాధర్‌ను విజయవాడలోని 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. విజయవాడలోని 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి టి. శశికళను భీమడోలులోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. గుడివాడలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి వై. సత్యవాణిని విజయవాడలోని 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. విజయవాడలోని చీఫ్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ బి. రామకృష్ణను మైలవరంలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. విజయవాడలోని 7వ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ రైల్వే కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ వై. శివ ప్రసాద్‌ను విజయవాడలోనే చీఫ్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించారు. గన్నవరంలోని 12వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి వి. ప్రసన్నను నూజివీడులోని 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. ఉయ్యూరులోని 10వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి టి. మాధవిని గన్నవరంలోని 12వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. బంటుమిల్లిలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి జి. అరుణ మాధురిని పాలకొల్లులోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. విజయవాడలోని 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులోఅసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీమతి ఆర్. గీతను గుడివాడలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేశారు. నూజివీడులోని 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న శ్రీ కె. కిశోర్ బాబును ఉయ్యూరులోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ & అదనపు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ప్రెసిడెంట్ శ్రీ పి. రామకోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు.

## శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న

# టైంట్రావెల్ నేపధ్య చిత్రం



**విజయవాడ,సెప్టెంబర్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ శృంఖలాదేవి ఫిలిమ్స్ సమర్పణలో గాదిరాజు రామరాజు దర్శకత్వంలో మరో కొత్త చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. విజయవాడ , గుంటూరు పరిసర ప్రాంతాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుగుతుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రామరాజు మాట్లాడుతూ టైం ట్రావెల్ నేపథ్యంలో పిరియాడికల్ డ్రామాగా ఈ సినిమాను రూపొందిస్తున్నా మన్నారు. ఒక డిఫరెంట్ కథాంశంతో సిల్వర్ స్క్రీన్ పై మునుపెన్నడూ చూడని కొత్త కథ, కథనం తో ప్రేక్షకుల ముందుకు త్వరలో రాబోతున్నట్లు ఆయన తెలియచేసారు . శశి పొన్నెగంటి , రామరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారని చెప్పారు. చిత్రంలో జై , సుబ్రహ్మణ్యం , కావ్య , పందిరి కృష్ణ , అజయ్ నారగాని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారని, శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుని సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నామని దర్శకుడు రామరాజు తెలిపారు.



## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "106" ఫిర్యాదులు.



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 23 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం లో నిర్వహించడం తెలిసిందే.ఈ నేపథ్యం లో సోమవారం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం లో ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి లు గౌతమీ శాలి, కే.ఎం. మహేశ్వర రాజు, మరియు ఎం. కృష్ణమూర్తి నాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 106 పిర్యాదులపై బాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు.సోమవారం అందిన ఫిర్యాదులలో నగదు లావాదేవి లకు సంబంధించినవి 23, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 20, భూవివాదాలకు సంబంధించినవి 6, వేధింపులకు సంబంధించినవి 9, మరియు వివిధ మోసాలకు సంబంధించినవి 24, దొంగతనాలకు సంబంధించినవి 2, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 22, మొత్తం 106 , పిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమం లో డి.సి.పి లు గౌతమీ శాలి, కే.ఎం. మహేశ్వర రాజు , మరియు ఎం. కృష్ణమూర్తి నాయుడు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## 100 ఏళ్ల తరువాత పెరికీడు లో గంగానమ్మ ఆలయ నిర్మాణం

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 23 (వార్తాప్రభ)** బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో ఆదివారం గంగానమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలసి గ్రామానికి అంతా మంచి జరగాలని ఈ వారాల పండుగ ( గంగానమ్మ జాతర )ను తరతరాలనుండి నిర్వహిస్తుంటారు. గ్రామంలో గాంగానమ్మ గుడి లేదు. గ్రామస్తులు గుడి కట్టాలనే నిర్ణయానికి వచ్చారు. శంకుస్థాపన చేసి ఫౌండేషన్ పనులు మాత్రం చేశారు. నిజం చెప్పాలంటే గుడి కట్టాలంటే కొంత డబ్బు కూడా లేదు. మీరు ప్రారంభించిన గుడి నేను కడతానంటూ ముందుకొచ్చాడు గ్రామానికి చెందిన ఎలక్ట్రీషియన్ గొర్రెల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆచ్చర్యపోయారు.



గ్రామపెద్దలు రామాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి ఆలోచించి చివరికి సరే అన్నారు. ఇది దైవసంకల్పంగా భావించిన శ్రీనివాసరావు చక చక పనులు ప్రారంభించాడు. గ్రామ పెద్దల్ని తీసుకువెళ్ళి గుడి నిర్మాణం జరుగుతున్న పనులు చూపించాడు. గ్రామ పెద్దలు అశ్చర్యపోయే విధంగా గుడి నిర్మాణం పూర్తిచేసి తాత గొర్రెల పాపారావు తండ్రి బంగారు నాయుడు స్మృతికి చిహ్నంగా శ్రీనివాసరావు, శ్రీనాగమణి ఆదివారం గంగానమ్మ సంబరాలు ఒక ప్రక్క జరుగుతుండగా దైవానుగ్రహం తో తను కట్టిన ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి అంకితం చేశారు . దేవాలయ నిర్మాణం చేసిన శ్రీనివాసరావు, శ్రీనాగమణి దంపతులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## "కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన" ఎమ్మెల్యే మందులసామేలు

### బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలి"



**అడ్డగూడూరు : సెప్టెంబర్ 23 (వార్త ప్రభ )**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో 39 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. నేను తుంగతుర్తి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఐదు కోట్ల 23 లక్షల 48 వేల రూపాయల చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 98 లక్షల చెక్కులు పంపిణీ చేశానన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న ఆరు గ్యారెంటీ పథకాల హామీలన్నీ ప్రతి ఒకటి అమలు చేస్తామన్నారు . నేను ఎమ్మెల్యేగా గెలవకుంటే బిక్కేరువాగులో దోసెడు ఇసుక ఉండకుండా చేసేవారన్నారు. నేను స్వయాన రైతును కాబట్టి రైతుల బాధ నాకు తెలుసు కాబట్టి ఈ ప్రాంతం నుంచి ఇసుక తరలించకుండా చూసుకునే బాధ్యత నాదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. అదేవిధంగా అడ్డగూడూరు మండలానికి ఐటిఐ కాలేజీ, రైతులు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న బునాదిగాని కాలువను త్వరలో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. రైతులు ఎవరు కూడా తొందరపడి ప్రవేట్ వ్యక్తులకు వరి ధాన్యాన్ని అమ్ముకోకుండా ఐకెపి సెంటర్లో అమ్ముకొని సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి ఐకెపి సెంటర్ లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పలువురు నాయకులు ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. కాంగ్రెస్ పార్టీలో సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు . స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, వ్యవసాయ అధికారి మధుసూదన చారి ,ఎం పి ఓ ప్రేమలత, ఆర్ఐ ఉపేందర్ , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగ యాదవ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంబట్ల రవీందర్, లక్ష్మయ్య,బాలెంల విద్యాసాగర్,బాలెంల సురేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు వీరలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## "జెఎల్ ఏం మోహిన్ ఫాషా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన" మోత్కూర్ ఏడిఈ





**అడ్డగూడూర్: సెప్టెంబర్ 23 (వార్త ప్రభ)**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం ధర్మారం జూనియర్ లైన్ మెన్ మోహిన్ ఫాషా తొమ్మిది నెలల క్రితం ఉద్యోగ రీత్యా భువనగిరి విద్యుత్ డివిజన్ కార్యాలయం లో పనులు ముగించుకొని బైక్ పై తిరిగి వస్తుండగా చాడ, ఆత్మకూర్ గ్రామాల మధ్యలో అదుపు తప్పి కింద పడి కోమాలోకి వెళ్లాడు చికిత్స కొరకై ప్రైవేట్ హాస్పిటల్ కు హైదరాబాద్ తీసుకెళ్లారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి తండ్రులు అప్పులు చేసి చికిత్స చేయిస్తున్నారు, ఎలాగైనా తమ కొడుకును కాపాడుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు కానీ చివరగా 22 తారీకు ఆదివారం రోజున మోహిన్ ఫాషా మృతి చెందినాడు, కుటుంబ సభ్యులు పేదరికం లో ఉన్న మా బిడ్డ కష్ట పడి చదువుకొని విద్యుత్ శాఖ లో ప్రభుత్వం కొలువు వచ్చింది ఇక మా కష్టాల తీరుతాయా అనుకున్నాం కాని కానరాని లోకాలకు మా కొడుకు పోయారంటూ కన్నీరు పెట్టుకున్నారు. మోత్కుర్ అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్ బాలు నాయక్ అడ్డగూడూర్ ఏఈ లు ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగ సంఘం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య, మృతుని కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం తరుపున కర్మ కాండ ల ఖర్చు ల నిమిత్తం ఇవ్వవలసి ఇరువై వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ లీడర్ మాలోతు వెంకన్న 1104 యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పగిడం యాదగిరి ప్రధాన కార్యదర్శి అమరనాథ్ డివిజన్ అధ్యక్షులు ఎస్కే షకీల్,నాయకులు సత్యనారాయణ, బాబు మోత్కూర్ నాయకులు కాటం శ్రీను తుప్పతి కృష్ణ మూర్తి,మహేష్ మరియు బి సి సంఘం జిల్లా అధ్యక్షులు ధరణి కోట నరేష్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ , పులకరం శేఖర్, పురుగుల శ్రీను, శోభన్ బాబు విద్యుత్ సంఘం నాయకులు మోహిన్ ఫాషా మృత దేహానికి నివాళులు అర్పించినారు

## మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ కు స్వాగతం పలికి సన్మానించిన బైరెడ్డి

**కనిగిరి సెప్టెంబర్ 24 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో ఐదు కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల శిలాఫలకం ఆవిష్కరణకు విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పోక నాయుడు బాబు, ఉప్పలపాటి హరిబాబు, పుష్పగుచ్చంతో స్వాగతం పలికి దృశ్యాలతో సన్మానించారు.

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి తీరుతాం

● ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వెల్లడి



**పెడన,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** నియోజకవర్గం బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంలోసోమవారం పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం. ఈ 100 రోజుల్లో ప్రజలు మెచ్చిన 'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్ను పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ... మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్ల రూ. 4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారు. చంద్రబాబు ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబుగారు హామీ ఇస్తున్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కూనప రెడ్డి వీరబాబు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు సర్పంచి కూనపరెడ్డి సునీత జోగి గౌరీ శంకర్ మహాకూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛత హీ సేవ లో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదాం-ఇల్ల రవి

● గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లో స్వచ్ఛత హీ సేవ పై అవగాహన సదస్సు





**మైలవరం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** స్వచ్ఛత హీ సేవ లో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదామని డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ హైదరాబాద్ వారు డాక్టర్ ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేయటం జరిగింది.దీనిని అనుసరించి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము ద్వారా అక్టోబర్ రెండో తారీకు వరకు కళాశాల లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన అవగాహన సదస్సు , సెమినార్ ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పరిసరాల పరిశుభ్రతపై ప్రసంగించారు.ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటి పరిసరాలు, కళాశాల ప్రాంగణం మరియు మైలవరం పట్టణ ప్రాంతం పరిశుభ్రముగా ఉంచడంలో తమ వంతు కృషి చేయవలసిందిగా కోరారు. ఈ ప్రోగ్రాం నందు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి. ఫణి కుమార్,యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మేజర్ మన్నే స్వామి, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజ భాష హిందీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి



**గిద్దలూరు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కంభం పట్టణంలోని మన్నాన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు రాజభాష హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని సత్య రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహబూబ్ ఖాన్, అర్ధవీడు మండల విద్యాశాఖాధికారి సత్తార్, బేస్తవారిపేట మండలం విద్యాశాఖాధికారి విద్యాశాఖ అధికారి కాశయ్య పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే రాజభాష ఇది దినోత్సవాన్ని నిర్వహించాలని, 9,10వ తరగతుల పాఠ్యాంశాలను కుదించాలని మ, 10 సెక్షన్లు దాటితే అదనంగా ఉపాధ్యాయున్ని నియమించాలని, హిందీ భాషను ప్రాథమిక స్థాయి నుంచి పాఠశాలలో పరిచయం చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా హిందీ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మొ్రి.పిచ్చయ్య, అధ్యక్షుడు సుభాని, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, హిందీ ప్రచార సభ నిర్వహకులు మధుసూదన్ రెడ్డి, కార్యనిర్వహకులు కాశింవలి, భాస్కర్, సునీల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మైలవరంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్





**మైలవరం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మాగాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే మైలవరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆరోగ్య సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.ఈ స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు,యువతీ యువకు లు, విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్,పారిశ్రామి క వేత్తలు, వ్యాపార సంస్థలు భాగస్వా ములు కావాలని కోరారు.మెడికల్ క్యాంపులో వైద్యులు పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతలపాటి బాలకోటేశ్వర రావు (బాల), గ్రామ సర్పంచ్ మంజు భార్గవి, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,పంచాయితీ ఈవో రఫీ,సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్నెండెంట్, వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది,ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే "ఇది మంచి ప్రభుత్వం" - వీరంకి వీరాస్వామిన్



**నందిగామ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రజా ప్రభుత్వ పాలన అభివృద్ధి దిశగా అడుగులు వేసిందనీ వందరోజుల పాలన అత్యద్భుతమని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ కొనియాడారు. సోమవారం విజయవాడ పార్లమెంటు సభ్యులు శివనాథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో మండల పరిధిలోని రాఘవపురం పల్లగిరి గ్రామాలలో వీరంకి వీరస్వామి "ఇది మంచి ప్రభుత్వం"ఇంటింటికి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ఆకాంక్షలకు పట్టం కడుతూ అభివృద్దే కంకణంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిజం చేస్తూ.. వైసీపీ అరాచకత్వంతో కుంటుపడ్డ మళ్లీ జవసత్వాలు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం రూపురేఖలను మార్చే దిశగా ఈ వందరోజుల్లో వడివడిగా ఎన్నో అడుగులు వేసుకుంటూ కదులుతోందనీ వీరాస్వామిన్ పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు. లిఏరోజుకొస్తాయో తెలియని ఉద్యోగుల, పెన్షన్దారుల జీతాలు ఠంఛనుగా ఒకటినే జమ చేస్తున్నామన్నారు. అరకొర పింఛన్ స్థానంలో పెంచిన పెన్షన్ నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందజేత కార్యక్రమం, అన్న క్యాంటీన్లకు అయిదేళ్ల గ్రహణం వీడి పేదోడి ఆకలి తీర్చుతూ కళకళలాడుతున్నాయిఅనీ వీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు. ఖాళీ ఖజానా నుంచి మళ్లీ ఆర్థిక పరిపుష్టి దిశగా పంచాయతీలు పయనం ఈ వందరోజుల్లో పంచాయతీలకు కోట్ల రూపాయల ఆర్థిక సంఘం నిధులు జమ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్సిక్స్ పథకాలు ప్రక టించింది. అందులో ఒక్కో హామీని వడివడిగా అమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఉమ్మినేని విక్రమ, గరిమిడి సురేష్, వేల్పుల బిక్షాలు, రాఘవపురం తెలుగుదేశం పార్టీ నాయకులు ఖమ్మం పాటి సత్యనారాయణ ,పెసరమల్లి సుబ్రహ్మణ్యం, పెసరమల్లి యేసు నల్లబోతుల శంకర్రావు,పెసరమల్లి ఆశీర్వాదం మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి వరం ముఖ్యమంత్రి సహాయ నిధి - ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తోందని నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాకానీ నగర్ లోని ఎంఎల్ఏ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను సౌమ్య పంపిణీ చేశారు. వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన రంగిశెట్టి నీలిమకు రూ.5లక్షలు, నందిగామ పట్టణ కాకానీ నగర్ కు చెందిన లేళ్ళ సావిత్రి రూ. 92,902/- ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలబారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి



**కంచికచర్ల,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కార్మికుల 44 చట్టాలను యదావిధిగా అమలు చేయాలని కార్మిక చట్టాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని కోరుతూ సోమవారం కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఐ ఎఫ్ టి యూ మరియు బీ సీ డబ్ల్యూ యూ ల ఆధ్వర్యంలో కంచికచర్ల పట్టణ పరిధిలోని గొట్టుముక్కల రోడ్డు దగ్గర 4 లేబరు కోడ్లు కలిగిన ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ నాయకులు, కార్మికులు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి హరికృష్ణరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల తరబడి కార్మికులకు అమలవుతున్న కార్మిక చట్టాల్లో ఉన్న కార్మిక హక్కులను కాలరాసి కార్మికుల జీవితాలను స్వదేశీ పరదేశీ పెట్టుబడిదారులకు ధార ధత్తం చేయాలని చూస్తున్నా కేంద్ర ప్రభుత్వం విధానం మార్చుకోవాలని గతంలో ఏ చట్టాలు అయితే ఉన్నాయో ఆ చట్టాలను యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ జిల్లా కమిటీ నాయకులు మర్రిపూడి పూర్ణచంద్రరావు, బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్కిశెట్టి ఆంజనేయులు, కాశిబోయిన రాంబాబు, బడేటి దాసు, కంభంపాటి శ్రీను, గంగిశెట్టి బుజ్జి, తాటికొండ వీరయ్య, కంభంపాటి మాధవ, చింతగుంట్ల కోటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారంలో ముందున్న బీసీ సోదరులు



**విస్సన్నపేట,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టిడిపి బీసీ సామాజిక వర్గ సీనియర్ నాయకులు మాధవరావు పలగాని ఇంటింటా స్టిక్కర్లు అంటిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సువర్ణపాలన వందరోజుల కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు 6000 వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు కు 4000 తల సేమియా వ్యాధిగ్రస్తులు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 10,000 తదితరులకు నెల నెల అందిన వైనాన్ని ఆయన మరొకసారి గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఆనాడు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కొరకు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు స్థాపించడం జరిగింది అన్న విషయం సర్వత్రా తెలిసిందే అని మీడియా సమావేశంలో చెప్పారు.ఈనాడు విస్సన్నపేట మండల టిడిపి అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గం నకు చెందిన మట్ట వేణుగోపాలరావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలుగా సంబారు నాగలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షుడిగా మర్రి బోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు కూడా బీసీ సామాజిక వర్గం నకు చెందిన వారవటం టిడిపి పార్టీ బీసీ సామాజిక వర్గంపై చూపిస్తున్న ప్రేమ అప్యాయతలకు నిదర్శనమని చెప్పవచ్చు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో కూడా బీసీ మహిళ రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉంటుందని వినిపిస్తున్నాయి. జట్ స్పీడ్ తో ముందుకు వెళుతున్న టిడిపి యువత ఎన్నికల కురుక్షేత్రం సంగ్రామంలో గెలిచేందుకు చాప కింద నీరులా గ్రామపంచాయతీ మరియు మండల ప్రజా పరిషత్ పీఠాలను కైవసం చేసుకునేందుకు రాజకీయ అపర చాణక్యులైన మేధావుల సలహా సంప్రదింపులతో ఇప్పటికే ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ పారిశుద్ధ్యం వీధిలైట్లు డ్రైనేజీ వ్యవస్థ రహదారులు తదితర అంశాలపై వీధుల ముఖ్య కూడళ్ళ వద్ద తమను తాము పరిచయం చేసుకుంటూ గతంలో వారికి ఉన్న సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడానికి గల కారణాలు పరిష్కరించేందుకు శాఖ పరంగా ఏ అధికారిని ముందుగా కలవాలి తదితర అంశాలపై యువ నాయకులు పట్టు సాధిస్తున్నట్టు తెలుస్తోంది . ఇదిలా ఉండగా ఒక నాయకుడు వితంతువులకు వృద్ధురాళ్లకు చీరల పంపిణీ చేస్తే మరోవైపు ఆడపడుచులకు పసుపు కుంకుమతో కూడిన చీరలు –సారెలు మరికొందరు నవరాత్రుల సందర్భంగా వినాయక చవితికి వినాయక విగ్రహాలు అదే రీతిలో అన్నదాన కార్యక్రమాలు అదే బాటలో విజయదశమి కి కూడా అడుగులు వేయనున్నట్లు తెలుస్తోంది.

# రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకోవాలి

**నందిగామ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** పంట నష్టం నమోదు చేయించుకున్న వారందరూ గ్రామ సచివాలయాలలోనూ మీసేవ కేంద్రాల్లోనూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా మండల సహాయ వ్యవసాయ సంచాలకులు ఐక్య శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో రైతులను కోరారు. నందిగామ డివిజనల్ అధికారి ఏ రవీంద్రరావు మరియు రెవెన్యూ ఆఫీసర్ నూతక్కి సురేష్ బాబుల సూచనలతో డివిజనల్ లోని నందిగామ చందర్లపాడు కంచికచర్ల మరియు వీర్లపాడు మండలాల్లోని రైతులందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని శ్రీనివాస్ తెలిపారు. అలా నమోదు చేయని యెడల ప్రభుత్వం వారు ద్వారా రావలసిన ఇన్ పుట్ సబ్సిడీ మంజూరు కాబడదని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# మైలవరంలో మహా అన్నదానం



**మైలవరం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని నూజివీడు రోడ్డులో గణేష్ టవర్స్ సమీపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా లోయ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం గణేష్ కమిటీ వారు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ 21 రోజులపాటు ఎంతో నిష్టతో పూజలు నిర్వహిస్తారు.ఈ అన్నదాన కార్యక్రమాని కి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు అనంతరం కమిటీ ఆధ్వర్యంలో తీన్మార్, డీజే ల మధ్య గణనాథుని గ్రామోత్సవా న్ని అంగరంగ వైభవంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, లోయ బ్రదర్స్ మరియు భక్తులు పాల్గొ న్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసి లడ్డూ చుట్టూ దేశ, రాష్ట్ర రాజకీయాలు



**వీరులపాడు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** జుజ్జూరు శాఖా మహాసభల సందర్భంగా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ సిపిఎం శాఖ నుండి ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభ నిర్వహిస్తున్నామని వీరులపాడు మండల మహాసభ అక్టోబర్ 25న జుజ్జూరు లో జరుగుతుందన్నారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలను మండల రాష్ట్ర దేశ రాజకీయ పరిస్థితుల పైన చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. దేశం,రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తిరుపతి దేవస్థానం లో లడ్డూ ప్రసాదం పేరుతో రాజకీయాలు తిప్పుతున్నారని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ దుమారం రేపుతున్నారని అన్నారు. వరదల వల్ల రాష్ట్ర ప్రజలు ఆర్థిక భారంతో కొనారిల్లుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నేను మంచి చేశాను నన్ను ఆశీర్వదించండి అని ప్రభుత్వం సభలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో వరదల వల్ల రైతులు, కౌవులు రైతులు, వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయి పంటల నష్టపోయి ఆర్థిక భారంతో వేలాదిమంది కార్మికులు పేద ప్రజలు వరదల్లో చిక్కుకొని సహాయం కోసం ప్రభుత్వాన్ని అర్థిస్తుంటే, ఏమాత్రం నష్టపరహారం ఇవ్వకుండా 10,000 ఇస్తాం 25,000 ఇస్తాం అంటూ చెబుతుందో తప్ప అరకొర సాయం ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆ నష్టపరిహారం ఏమాత్రం సరిపోదని విజయవాడ ప్రాంతంలో రెండు లక్షల 72 వేల కుటుంబాలు వరద ముంపు కి గురయ్యాయని, ఆ కుటుంబాలు 50,000 నుంచి రెండు లక్షలు పైగా నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఏమాత్రం సరిపోదని నష్టపరిహారాన్ని ప్రభుత్వం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, కౌవులు రైతులు సాగు చేస్తున్న భూములు పంటతో పాటు పొలాలు మేట వేసాయన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం పెంచాలని ఆయన అన్నారు. ఈ సమస్యలు ఏమి పట్టనట్టు తిరపతి లడ్డూ చుట్టూ రాజకీయాలు తిప్పుతూ మీడియాని, ప్రజలను, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ చర్చలు జరుపుతున్నారని ఆయన ఆవేదన విధంగా వ్యక్తం చేశారు. అదేమని ప్రశ్నిస్తే బిజెపి, ఆర్ఎస్–ఎస్ లాంటి వారు పార్టీ కార్యాలయాల పైన దాడులు నిర్వహిస్తుందని, ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలు పట్టించుకుని, లడ్డూ సమస్య పోలీస్ శాఖకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వీరులపాడు మండల కార్యదర్శి చాట్ల రవి, మండల కమిటీ సభ్యులు షేక్ లాల అహ్మద్ మరియు మంగళ పూడి సుందర్ రావు, షేక్ చాంద్, బేగం తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం రెండు లక్షల చెక్కు అందజేత



**ఆగిరిపల్లి, సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ఉపాధి శిక్షణ తరగతుల సంఘం సభ్యులు రెండు లక్షల రూపాయల చెక్కును సోమవారము రాష్ట్ర విద్యాశాఖ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి నారా లోకేష్ కు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిదికి ఉపాధి శిక్షణాధికారుల సంఘం అధ్యక్షులు బి. వీరభద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సురేంద్ర బాబు అసోసియేషన్ కోర్ కమిటీ మెంబర్స్ ముఖ్యమంత్రి నివాసంలో కలసి చెక్కును అందజేయడం జరిగిందని, అసోసియషన్ ముఖ్య సలహాదారులు పి. వెంకట్రావు, వి. విజయమారుతీ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ మెంబర్స్ శిరీష, జి. రమేష్ బాబు, కె. మాధవరావు, హిమబిందు, పి. ప్రకాష్ బాబు, కావూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది పోస్టర్ల ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత



**మైలవరం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** మైలవరం శాసనసభ్యులు వారి కార్యాలయంలో సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలసి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పొలం పిలుస్తోంది పోస్టర్లను ఆవిష్కరించారు.ముందుగా వ్యవసాయ శాఖాధికారులతో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ సమావేశమయ్యారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అన్నదాతలకు అవసరమై న అన్ని వసతులు కల్పించేందుకు పొలం తెలుస్తోంది పేరుతో కార్యక్రమా లను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పశు సంవర్ధకశాఖ,సేంద్రియ,మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమా న్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మైలవరం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల),ఎన్డీఏ మహాకూటమి నాయకులు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి సంధ్యారాణి, సామాజిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ సిహెచ్ ప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 27న జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27వ తేదీన విజయవాడలోని ప్రభుత్వ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణాజిల్లా జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అట్లూరి రాజశేఖర్, గోగులముడి విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకల్లా ఎస్ ఆర్ ఆర్ కళాశాలలోని వాలీబాల్ క్రీడా మైదానంలో రిపోర్ట్ చేయాలన్నారు. జిల్లాలో ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని అన్నారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు కర్నూలు జిల్లాలో సెప్టెంబర్ 6, 7 తేదీలలో జరగబోయే ఏడవ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# రాష్ట్ర త్రోబాల్ పోటీలలో సత్తా చాటిన కీర్తి రితిక



**గన్నవరం,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** గన్నవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసి విద్యార్థినులు పుట్టా కీర్తి, ఏం రితిక గత రెండు రోజులుగా విశాఖపట్నంలో జరిగిన అంతర జిల్లాల అండర్ 19 త్రో బాల్ పోటీలలో సత్తా చాటారు. కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి ఇరువురి క్రీడాకారులు జట్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశాఖపట్నం జట్టుపై చివరి నిముషం వరకు పోరాడి ఒక్క పాయింట్ తో పరాజయం చెంది రజత పతకం సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కారకులైన కీర్తి, రితికలను వీరికి ఉత్తమ శిక్షణ ఇచ్చి విజేతలుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు నగరంలోని క్రీడా ప్రముఖులు, క్రీడా సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వం నుండి నూతన జీవో రాగానే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు : తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

● జర్నలిస్టులకు ఇంటి స్థలాలపై కలెక్టర్ కు వినతిపత్రం అందించిన ఏ.పీ.ఎం.పి.ఏ. జిల్లా అధ్యక్షులు కోలా లక్ష్మీపతి



**తిరుపతి,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై నూతన జీవో విడుదల కావాల్సి ఉందని, అది రాగానే తిరుపతి జిల్లా పరిధిలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వెల్లడించారు. తిరుపతి జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాల్సిందిగా, సోమవారం ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ తిరుపతి చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కోలా లక్ష్మీపతి జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. నాలుగు మాసాల క్రితం గత ప్రభుత్వం రాష్ట్ర సమాచార శాఖ వెబ్సైట్ ద్వారా జర్నలిస్టులందరూ నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం విద్యాసంస్థల్లో రాయితీ కల్పించే విషయమై ఆదేశాలు ఇవ్వాలన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ సొంత భవన నిర్మాణం కోసం ప్రభుత్వం వైపు నుండి స్థలం కేటాయించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే తిరుపతి ఎమ్మార్వో కార్యాలయం వెనుకవైపు ఉన్న స్థలాన్ని తిరుపతి ప్రెస్ క్లబ్ కోసం ఎంపిక చేసినప్పటికీ దానిపై ఆదేశాలు ఇవ్వకుండా పెండింగ్లో ఉంచారని గుర్తు చేశారు. జర్నలిస్టులకు కరోనా ముందు వరకు కొనసాగిన రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించి చర్యలు తీసుకోవాలని కూడా వినతి పత్రంలో డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ వెంటనే స్పందించి సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బాలకొండయ్య ను పిలిపించి మాట్లాడారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, ఇంటి స్థలాల సమస్య మాత్రం ప్రభుత్వం నుండి జీవో రావాల్సి ఉందని అన్నారు. ప్రెస్ క్లబ్ కు స్థలం విషయమై ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ తిరుపతి జిల్లా నాయకులు నామా వరదరాజులు, ఉమాపతి తదితరులు ఉన్నారు.

# బూట్ క్యాంపులతో సాంకేతిక సృజన - దాసరి నరేంద్ర





**విజయవాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** రోబోటిక్ బూట్ క్యాంపులతో విద్యార్థుల్లో సాంకేతిక సృజన అలవడుతుందని గుంటూరు జిల్లా గురజాలకు చెందిన రోబోటిక్స్ తయారీ నిపుణులు దాసరి నరేంద్ర అన్నారు. విజయవాడ కృష్ణలంకలోని కృష్ణచైతన్య పబ్లిక్స్కూలులో రోబోటిక్ శిక్షణాతరగతులనుద్దేశించి ఆయన ప్రశాంగించారు. రోబోటిక్స్ టెక్నాలజీ ద్వారా పొలంలో విద్యుత్ మోటార్ ఆన్, ఆఫ్ ఫోన్ ద్వారా ఇంట్లో నుంచే చేయొచ్చని తెలిపారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్తే లైట్లు,ఫ్యాన్లు ఆటోమెటి క్ గా ఆగిపోతాయన్నారు. కారు నడుపు తున్నారా? నిద్ర వస్తే సీటుబెల్టు అలారం జాగ్రత్త అంటూ హెచ్చరిస్తుంది. కారు వేగంగా నడుపుతున్నారా? స్పీడు ఎక్కువైంది తగ్గించండి? అంటూ వార్నింగ్ వస్తుందన్నారు. హెల్మెట్ పెట్టుకుంటేనే మీ టూవీలర్ స్టార్టవు తుం దని వివరించారు. అదే ఇన్నోవేషన్ రోబోటిక్స్ ప్రత్యేకతగా వివరించారు. ఇప్పుడు ప్రపంచం ఈ సెన్సార్ టెక్నాల జీపైనే ఆధారపడి నడుస్తోందన్నారు. ఇలాంటి ఇన్నోవేషన్ టెక్నాలజీని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత ను పెంపొందించటానికి ఇన్నోవేటివ్ బూట్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 5 నుంచి 9వ తరగతి వరకూ విద్యార్థులకు ఈ పోగ్రాం ద్వారా ఇన్నోవేటివ్ థింకింగ్, ప్రాజెక్టుల డిజైనింగ్ నేర్పిస్తున్నామని వెల్లడించారు గత ఆరేళ్లుగా ఎస్ఆర్ఎంయు రోబోటిక్స్ బూట్ క్యాంపులను కొనసాగి స్తున్నామన్నారు. 20 21లో ఎస్ఆర్ఎంయు రోబోటిక్స్ బూట్ క్యాంపు పేరుతో తయారీ యూ నిట్ను కూడా ఏర్పాటు చేశామని పేర్కొ న్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు ఇలాంటి క్యాంపులకు హాజరైతే భవిష్యత్తులో వారు మం చి నిపుణులు గా మార తారన్నారు. కృష్ణచైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లకిరెడ్డి ప్రవీణ్రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం మొత్తం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) విధానంలో నడుస్తోందన్నారు. మనం ఏ రంగంలో ఉన్నా మరింత సృజనతో నైపుణ్యతకు రోబోటిక్స్ అవసరం ఉందన్నారు. ఈ టెక్నాలజీ నేర్చుకుంటే ఏ రంగంలోనైనా నిపుణత సాధించొచ్చునని వివరించారు. 6 నుంచి 9వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను బృందాలుగా ఏర్పాటుచేసి ఈ శిక్షణా తరగతులు బోధిస్తున్నారు. మొదటగా థియర్ తరగతులు బోధిస్తూ నేర్చుకున్న విషయాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్తో ప్రయోగాలు చేస్తున్నారు. 'ఎడ్జ్ డిటెక్షన్ రోబోట్ వెహికల్'ను తయారుచేయించా రు. ఇందులో గ్రావిటీ డిజిటల్ ప్రాక్షిమిటీ సెన్సార్, రిలే మాడ్యూల్స్, వోల్టేజ్, స్పీడ్ కంట్రోలర్స్, ఆల్ట్రాసోనిక్ సెన్సార్స్, స్టెప్పర్ మోటార్లను ఉపయోగించారు. ఇది ఘాట్రోడ్డులో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఉపయోగపడుతుంది. ప్రాథమికస్థాయిలోని విద్యార్థులు సైతం డిప్లమో, ఇంజనీరింగ్ విద్యార్థులస్థాయి అవగాహనతో చక్కగా ప్రాజెక్టులను తయారుచేస్తున్నారు.

# జనసేన గుడివాడ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 116 కొబ్బరికాయలు కొట్టి 'ఈ తప్పు క్షమించమని' వేడుకోలు..!





**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి లడ్డు అపవిత్రం అయిన కారణంగా సనాతన ధర్మం కాపాడాలి అని డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ గారు దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో అయన చెపట్టిన దీక్షకు మద్దతుగా సోమవారం స్థానిక బంటుమిల్లి రోడ్ లోని భీమేశ్వర స్వామి ఆలయంలో బూరగడ్డ శ్రీకాంత్ తో కలిసి మిత్ర పక్షాలు, జనసైనికులు, జనసేన నాయకులు, మహిళలు, భక్తులు పవన్ కళ్యాణ్ గారి దీక్ష కు మద్దతు తెలియచేశారు. మద్దతులో భాగంగా 116 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం ఎంతో పవిత్రం గా భావించే హిందువులు, అటువంటి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీ ప్రభుత్వం పైన తగిన విచారణ చేయించి దోషులను శిక్షించాలని కోరారు. అన్ని ధర్మాల్ని సమానంగా చూసే జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్న దీక్షకు మద్దతు తెలియచేసి.. భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు యర్రపోతు అర్జున్, హిందూ ధర్మ ప్రముఖులు శ్యామ్ మరియు జనసేన పార్టీ నాయకులు ఆంజనేయులు, వినోద్, సాయి కృష్ణా, నవీన్, వెంకట్, సాయి పవన్, భాను, వైఎస్సార్, పూర్ణ, వీరమహిళలు కళ్యాణి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టిన చల్లపల్లి పోలీసులు

● జెసిబి సహా టిప్పర్ లారీ సీజ్.





**చల్లపల్లి: అవనిగడ్డ: సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు యత్నించిన పోలీస్ సిబ్బందితో ఘర్షణకు దిగి ఇబ్బందికి గురిచేసిన ఘటనలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని ఒక జెసిబి , టిప్పర్ లారీని సీజ్ చేశారు. స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చల్లపల్లి మండలం నిమ్మగడ్డ రెవెన్యూ గ్రామ పరిధిలోని కృష్ణా నదిలో ఆదివారం రాత్రి జెసిబితో లోడింగ్ చేసి ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని విఆర్ఓ పరిశే కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారుల ఆదేశాలతో స్టేషన్ సిబ్బంది బి.అంకబాబు ,ఎస్.కె.అబ్దుల్లా ,ఏ.పాండురంగారావు మరికొందరు నిమ్మగడ్డ రేవులోని ఘటనాస్థలానికి వెళ్లారన్నారు. పోలీస్ సిబ్బంది రాకతో అక్కడే ఉన్న కొర్రపాటి కిషన్ కుమార్,మేడేపల్లి శ్రీనివాసరావు,పల్లికొండ శ్రీనివాసరావు, వేముల కృష్ణ మరికొంత మంది పోలీసు సిబ్బందితో ఘర్షణకు దిగటంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఘటనాస్థలంలో వాస్తవ పరిస్థితి సమాచారం అందుకున్న ఎస్ ఐ ,సిఐలు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు చేయడంతో పాటు కొర్రపాటి కిషన్ కుమార్,మేడేపల్లి శ్రీనివాసరావు,పల్లికొండ శ్రీనివాసరావులను అదుపులోకి తీసుకుని జేసిబి సహా ఓ టిప్పర్ ను సీజ్ చేసి స్టేషన్ కు తరలించారు. వేముల కృష్ణ మరికొందరు పరారయ్యారు. సిఆర్జెడ్ పరిధిలోని నిమ్మగడ్డ రేవులో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా కు తెరతీసిన కొంతమంది , అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపై దురుసుగా ప్రవర్తించి, ఘర్షణకు దిగారన్న సమాచారం దావానలంలా వ్యాపించడంతో ఏంజరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. అదుపులోకి తీసుకున్న ముగ్గురు నిందితులతో పాటు సీజ్ చేసిన జేసిబి, టిప్పర్ లారీని స్టేషన్ కు తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. చల్లపల్లి మండలంలోని కృష్ణానదిలో ఇసుక త్రవ్వకాలు, రవాణాపై కొంతమంది స్థానికుల ఫిర్యాదు మేరకు న్యాయస్థానం నిషేధం విధించింది. న్యాయస్థానం ఉత్తర్వులను త్రోసిపుచ్చి కొందరు అక్రమార్కులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటంతో ప్రశాంతమైన కృష్ణా నదిలో ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. నిభంధనలకు వ్యతిరేకంగా చేపట్టిన అక్రమ ఇసుక త్రవ్వకాలను సమర్ధవంతంగా అరికట్టిన పోలీసుల పనితీరుపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# వరద బాధితుల సహాయార్థం.. సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కులు అందజేసిన దాతలు



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** ప్రకృతి విపత్తుతో వచ్చిన వరదల కారణంగా కష్టాల్లో ఉన్న బాధితులకు అండగా నిలిచి చేయూతనందించిన దాతలు మరియు స్వచ్ఛంద సంస్థలకు చేతులెత్తి నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వరద బాధితుల సహాయార్థం మాంటిస్సోరి మహిళా సంఘం లక్ష రూపాయలు.. అన్నె నరసింహారావు పుష్ప లీలావతి దంపతులు లక్ష రూపాయలు.. యలమంచిలి నాగేశ్వరరావు దంపతులు 50వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఉదయం రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు అందజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజల్లో కూడా ఎంతో చైతన్యం వచ్చిందని ఎమ్మెల్యే రాము అన్నారు. విపత్కర సమయంలో పెద్ద మనసుతో ముందుకు వచ్చి వరద బాధితులకు అండగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యులవుతున్న దాతలకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి మహిళా సంఘం అధ్యక్షురాలు వల్లూరుపల్లి లక్ష్మి,ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జాస్తి, కార్యదర్శి వల్లూరుపల్లి శారద, కోశాధికారి ఝాన్సీ లక్ష్మి, సంయుక్త కార్యదర్శి దండమూడి జయలక్ష్మి ,కాజ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి... శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాల ఈ.వో. గా గోపాలరావు నియామకం



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కొల్లేటికోట శ్రీ పెద్దింట్లమ్మ అమ్మ వారీ గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణ అధికారి (గ్రేడ్ -2)గా విధులు నిర్వహిస్తున్న కందుల వేణుగోపాల రావు బదిలీపై స్థానిక శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం మరియు గ్రూప్ దేవాలయములు అనగా శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం, గుడివాడ శ్రీ దేవరకొండ నాగన్న సత్రం, గుడివాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, గుడివాడ శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం, గుడివాడ శ్రీ ఘంటశాల నాగ భూషణం వైశ్య అన్నదానం సత్రం, గుడివాడనకు దేవాదాయ ధర్మదాయ శాఖ, (గొల్లపూడి, విజయవాడ) కమీషనర్ ఉత్తర్వులను అనుసరించి కార్య నిర్వహణ అధికారిగా బాధత్యలు చేపట్టనున్నారు. గతంలో గోపాలరావు పట్టణం లోని అనేక దేవాలయాల్లో విధులు నిర్వహిస్తూ.. అనేక వేడుకలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

# పుత్తా దుర్గా కు డాక్టరేట్ ప్రధానం



**విజయవాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** శ్రీమతి పుత్తా దుర్గ చేసిన పరిశోధనలను గుర్తించి విట్ విశ్వవిద్యాలయం అమరా వతి ఆంధ్ర ప్రదేశ్ వారు డాక్టరేట్ ను ప్రధానం చేశారు పుత్త దుర్గా వీటి విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం విభాగం ఆచార్యులు డాక్టర్ దీప్తి గుడవర్తి వారి పర్యవేక్షణలో ఏ మల్టీ మోడల్ లర్నింగ్ అప్రూవ్స్ ఫర్ ది క్లాసిఫికేషన్ ఆఫ్ డి సెంటిమెంట్స్ ఇన్ టెక్స్ట్ డేటా యూజింగ్ అను అంశంపై అనేక పరిశోధనలను చేశారు తన పరిశోధనా కాలంలో 8 జాతీయ పరిశోధనా పత్రాలను మూడు బుక్ చాప్టర్స్ ను మరియు నాలుగు పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ స్థాయి జర్నల్స్ లో ప్రచురించారు అలాగే 2 మేధోసంపత్తి హక్కులను పొందారు ప్రస్తుతం దుర్గ ఆగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్ అర్ ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకట్రావు ప్రిన్సిపల్ డాక్టర్ సి నాగ భాస్కర్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ జి సాంబశివరావు అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి రోశయ్య కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిరాలు డాక్టర్ సునీత మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు డాక్టర్ పుత్తా దుర్గా ను అభినందించారు

# సమాజ ఉన్నతిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎనలేనిది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** సమాజ ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతు, పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సఫాయి మిత్ర సురక్ష వైద్య శిబిరాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ శిబిరంలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరిసరాల పరిశుభ్రతకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో.. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా సఫాయి మిత్రా సురక్ష వైద్య పరీక్షల శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే రాము అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పారిశుధ్య కార్మికులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. అక్టోబర్ రెండో తేదీ వరకు హాస్పటల్లో సఫాయి మిత్రా సురక్ష వైద్య శిబిరం కొనసాగుతుందని హాస్పటల్ సుపరిండెంటెంట్ ఇందిరా దేవి ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్, యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమా, గుడివాడ బిజెపి అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, జిల్లా నాయకులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), గుడివాడ ఎంపిడిఓ ఏవి రమణ, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పలు విభాగాలు చెందిన వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి

● ఎస్.ఎఫ్.ఐ కార్యదర్శి ఎస్ సమరం

● ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు సామూహిక రాయబారం..



**గుడివాడ,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు సామూహిక రాయబారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు ఎస్ సమరం, ప్రేమ్ లు మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరిట విద్యావ్యవస్థను ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని అందులో భాగంగానే డిగ్రీ విద్యావ్యవస్థలో అనేకమైనటువంటి మార్పులు చేసిందని ఈ మార్పులు ఏమాత్రం కూడా విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు లేవనీ, కావున డిగ్రీ విధానంలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అలాగే గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు 3480 కోట్లు తక్షణమే విద్యార్థులకు విడుదల చేయాలనీ, అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3వేల వరకు పెంచాలని, పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను తక్షణమే హాస్టల్స్ కు విడుదల చేయాలని వారు అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం ఆపాలనీ.. యూనివర్సిటీలో అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్నటు వంటి అధ్యాపక పోస్టులన్నీ భర్తీ చేయాలన్నారు. హాస్టల్లో గత మూడు సంవత్సరాలు వరకు ప్రభుత్వం పట్టించుకోని కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు సౌకర్యమైనటువంటి దోమతెరలను అలాగే దోమలను నివారించేందుకు రసాయనాలు కూడా ప్రభుత్వం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల మన రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ మంది విద్యార్థులు చదువుకునే కళాశాలలో మూడవ స్థానంలో ఉందని కానీ అటువంటి కళాశాలలో విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేక బయట వచ్చి చదువుకోవలసిన దుస్థితి ఏర్పడిందని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని వాళ్లకి అదనంగా తరగతి గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలి




**కంకిపాడు,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంద ని పెనమలూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ముప్పారాజ అన్నారు. మండల కేంద్రమైన కంచిపాడులో వైసిపి ప్రభుత్వ హ్యాంలో శ్రీవారి లడ్డు లో జరిగిన అవినీతి అక్రమాలపై దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మద్దతుగా విష్ణాలయం లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పా రాజా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వును కలిపారంటూ వస్తున్న విమర్శలపై రాష్ట్ర ప్రభుత్వం నిగ్గు తేల్చుతుంది. దుర్మార్గాలకు పాల్పడిన వైసిపి నాయకులు ఇంకా బుకాయించటం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బోయిన నాగరాజు, బోయిన రోహిణి కుమారి, అడపా నాగశ్రీ ,గుడివాడ మల్లీ బాబు, సుంకర శివ, పచ్చిపాల శేఖర్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి బొర్రా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of
The XIIth Addl. District Judge
At Vijayawada
M.V.O.P. No. 419/2023

Between :-
Peeta Uma Sankar ... Petitioner
And
Morla Sambasiva Rao And Others .... Respondents

To
R-1 : Morla Sambasiva Rao,
S/o. Venkateswara Rao,
Motor Cycle Rider,
R/o. 41-9-16,
Ramalayam Street,
Krishna Lanka, Vijayawada,
Krishna Dt.
R-2 : Morla Venkateswara Rao,
S/o. Late Venkata Swamy,
Motor Cycle Owner,
R/o. 41-9-16,
Ramalayam Street,
Krishna Lanka, Vijayawada,
Krishna Dt.

పై నెంబరు పిటీషన్, పిటీషనరుకు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేసుకొనగా, సదరు 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది. 24-09-2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు పై తేదీన ఉదయం గం. 10-30 ని.లకు మీరు ప్రత్యక్షంగా గాని, లాయరు గారి ద్వారా కాని హాజరై మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షంగా తీర్మానింపబడును. వకీలు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోగలరు. ఆక్షేపణలు ఉన్న యెడల పైన తెల్పిన కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30 లకు హాజరై తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపర్చడమైనది.

(By Court Order)
I. మురళీ కృష్ణధర్, M.A., LL.M,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మండల కూటమి నేతలు



**కృత్తివెన్ను,సెప్టెంబరు 23 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రచారంజకమైన పాలన అందిస్తున్నామని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి,వంద రోజుల్లో ప్రభుత్వం ఏ విధంగా పరిపాలన చేసిందనే విషయాలపై ప్రజలకు తెలియచెప్పే చక్కని కార్యక్రమం అని రత్తయ్య అన్నారు. ఎండపల్లి పంచాయతీ గాంధీ నగరంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు ఇచ్చే పెన్షన్ల పెంచి ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతాయి అని చెప్పారు. ఈ నెలలో వచ్చిన తుఫాను,వరదల కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైందని, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించి,మరింత నష్టం వాటిల్లకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలిచి, నిత్యవసర సరుకులను అందించటమే కాకుండా వరదల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే రీతిలో సహాయ కార్యక్రమాలు ఉమ్మడి ప్రభుత్వం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు బత్తుల పూర్ణచంద్రరావు, ఎండపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహారావు, బిజెపి జిల్లా నాయకులు దాసరి వెంకట శ్రీనివాస్, కొప్పర్తి శ్రీరామ్మూర్తి, పత్తి రాము,ఈమన సీతారామాంజనేయులు, జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188